నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 4-12-2019 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 110 | పేజీలు: 4 | వెల: రూ.1/-

ఆర్జేడీ అధ్యక్షుడిగా లాలు ఏకగ్రీవ ఎన్నిక

పట్నా, డిసెంబర్ 3: రాష్ట్రీయ జనతా దళ్(ఆర్జేడీ) పార్టీ జాతీయ అధ్యక్షుడిగా మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన పార్టీని స్థాపించి 22ఏండ్లు పూర్తౌది. పార్టీ అధ్యక్షుడిగా లాలూ ఎన్నికవడం ఇది 11వసారి కావడం విశేషం. పార్టీ అధ్యక్ష పదవికి లాలూ ఒక్కడే నామినేషన్ వేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 1997లో ఆర్జేడీని స్థాపించినప్పటి నుంచి ఆయనే అధ్యక్షుడిగా ఎన్నికవుతూ వస్తున్నారు. 15ఏళ్ల పాటు బిహార్‌ను ఏలిన లాలూ రాజకీయ జీవితం 2005 నుంచి పతనం దిశగా సాగింది. దాణా కుంభకోణంలో లాలూకు సీబీఐ ప్రత్యేక కోర్టు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించిన విషయం తెలిసిందే. లాలూ చిన్న కుమారుడు తేజస్వీ యాదవ్ పార్టీ బాధ్యతలు చేపడతారని ఊహాగానాలు బాగా వినిపించాయి

న్యూఢిల్లీలో కేంద్రమంత్రి గడ్కరీని కలసి వినతి పత్రం అందచేసిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి. చిత్రంలో పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వర రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పెండింగ్ రహదారులకు నిధులివ్వండి

- కేంద్ర మంత్రి గడ్కరీనికోరిన రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి
- గడ్కరీతో భేటీ అయిన జగదీష్‌రెడ్డి, తెరాస ఎంపీలు
- సీఎం కేసీఆర్ రాసిన వినతిపత్రాలను అందజేత

న్యూఢిల్లీ, డిసెంబర్3(ఆర్ఎన్ఎ) : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రహదారుల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని, నూతన రహదారులకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర రోడ్లు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరినట్లు రాష్ట్ర మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఢిల్లీ పర్యటనలో ఉన్నమంత్రి జగదీష్‌రెడ్డి, తెరాస పార్లమెంటరీ పార్టీ నేత నామా నాగేశ్వరరావు, ఎంపీలతో కలిసి నితిన్ గడ్కరీని కలిశారు. ఈ సందర్భంగా నేతలు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై గడ్కరీతో చర్చించారు. అనంతరం మంత్రి జగదీష్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు... రాష్ట్రంలో పెండింగ్ రహదారుల అంశాలను గడ్కరీ దృష్టికి తీసుకెళ్లినట్లుగా తెలిపారు. సీఎం కేసీఆర్ రాసిన వినతి పత్రాలను కేంద్రమంత్రికి అందజేసినట్లు చెప్పారు. గతంలో రాష్ట్రానికి 3,150కిలోమీటర్ల రహదారులు మంజూరు చేశారన్నారు. వీటిలో 680కిలోమీటర్లకు గుర్తింపు సంఖ్య ఇవ్వలేదని వీటికి గుర్తింపు సంఖ్యలను ఇవ్వాల్సిందిగా కోరటం జరిగిందని మంత్రి తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు జాతీయ రహదారులు సాడయ్యాయని, వీటి మరమ్మతులు త్వరితగతిన చేయించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా వరంగల్ - భూపాలపల్లి రహదారిలో రెండు అండర్ పాస్‌లు.. ఆలేరు - నియోజకవర్గంలో రెండు అండర్ పాన్‌లు ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించామన్నారు. కోదాడ-మిర్యాలగూడ మార్గంలో కొన్ని గ్రామాల రూట్లను కలపాల్సిందిగా కోరామన్నారు. హైదరాబాద్ రీజినల్ రింగ్‌రోడ్డు విషయాన్ని మరోసారి గడ్కరీ దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి వెల్లడించారు.

నెక్లెస్‌రోడ్‌లో దివ్యాంగుల అవగాహన నడక

నెక్లెస్ రోడ్డులో దివ్యాంగుల అవగాహనా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి.

హైదరాబాద్ డిసెంబర్ 3: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని నెక్లెస్ రోడ్‌లో నేడు అవగాహన నడక కార్యక్రమాన్ని చేపట్టారు. వికలాంగుల హక్కుల వేదిక, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి కొప్పుల ఈశ్వర్, మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యారెడ్డి, దివ్యాంగుల జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, దివ్యాంగ హక్కుల వేదిక కార్యదర్శి జగదీశ్వర్, డిప్యూటీ కమిషనర్ పట్నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారత ఆర్థికవ్యవస్థను ఆ దేవుడే కాపాడాలి!

- ట్విటర్‌లో మాజీ కేంద్ర మంత్రి చిదంబరం

న్యూఢిల్లీ, డిసెంబర్3(ఆర్ఎన్ఎ) : భారత ఆర్థిక వ్యవస్థను ఆ దేవుడే కాపాడాలని మాజీ కేంద్ర మంత్రి చిందంబరం అన్నారు. ఈమేరకు మంగళవారం ఆయన ట్విటర్‌లో పోస్టు చేశారు. జీడీపీకి ఎలాంటి ప్రాముఖ్యం లేదంటూ భాజపా ఎంపీ నిషికాంత్ దుబే చేసిన వ్యాఖ్యలపై చిదంబరం తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో భారత ఆర్థిక వ్యవస్థను ఇక ఆ దేవుడే కాపాడాలంటూ ట్విటర్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. పన్నుల చట్టాల(సవరణ) బిల్లుపై లోక్‌సభలో చర్చ సందర్భంగా భాజపా ఎంపీ దుబే మాట్లాడుతూ.. 'స్థూల జాతీయో త్పత్తి(జీడీపీ)కి ఎలాంటి ఔచిత్యం లేదు.

దాన్ని బైబిల్, రామాయణం, మహాభారతంలా చూడకూడ దంటూ వ్యాఖ్యానించారు. దీంతో ఇది కాస్తా వివాదాస్పదంగా మారింది. దుబే వ్యాఖ్యలపై చిదంబరం ట్విటర్ వేదికగా స్పందిస్తూ.. జీడీపీ గణాంకాలు అసంబద్ధమైనవని, వ్యక్తిగత పన్నులు తగ్గుతాయి. దిగుమతి సుంకాలు పెరుగుతాయి.. ఇవే సంస్కరణలపై భాజపా ఆలోచనలు అని అన్నారు. ఇక దేశ ఆర్థిక వ్యవస్థను ఆ దేవుడే కాపాడాలని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఐఎన్ఎక్స్ మీడియా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న చిదంబరం ప్రస్తుతం తిహార్ జైలులో ఉన్నారు. దీంతో ఆయన ట్విటర్ ఖాతాను చిదంబరం కుటుంబసభ్యులు నిర్వహిస్తున్నారు.

చరిత్రలో నేటినిజం

కం॥ శృంగారమ్ము లకించన
సంగర రంగమ్ము లూని శౌర్యము జూపన్
భగంబమ్మై శృంగంబమ్మై
సంగీతమ్మై దిగె "ఘంటసాల" గళమునన్!!

(డిసెంబర్ 4 ఘంటసాల జయంతి)

-రాధశ్రీ

సెల్: 9494481210

నెక్లెస్ రోడ్డులో దివ్యాంగుల అవగాహనా వాక్

జెండా ఊపి ప్రారంభించిన స్పీకర్ పోచారం

హైదరాబాద్,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని నెక్లెస్ రోడ్‌లోఅవగాహన నడక కార్యక్రమాన్ని చేపట్టారు. వికలాంగుల హక్కుల వేదిక, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి కొప్పుల ఈశ్వర్, మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యారెడ్డి, దివ్యాంగుల జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, దివ్యాంగ హక్కుల వేదిక కార్యదర్శి జగదీశ్వర్, డిప్యూటీ కమిషనర్ పట్నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథులకు ఇంటర్వ్యూలు

సమాచారం అందని వారికి 7న ప్రత్యేక అవకాశం

హైదరాబాద్,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): తెలంగాణ సాంస్కృతిక సారథిలో రాష్ట్రవ్యాప్త కళాకారుల నియామకానికి ఇంటర్వ్యూల పక్రియ కొనసాగుతున్నదని నియామక కమిటీ ఒక ప్రకటనలో పేర్కొన్నది. దీనికి సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న కళాకారులకు గతనెల 25న ప్రారంభమైన ఇంటర్వ్యూలు ఈ నెల 7వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొంది. ఇంటర్వ్యూ సమాచారం సకాలంలో అందుకోనివారికి తేదీ ముగిసినప్పటికీ ఈ నెల ఏడున ఉదయం 10.30 గంటలకు నగరంలోని మాదాపూర్ కావూరిహిల్స్‌లోని స్టేట్ ఆర్ట్‌గ్యాలరీలో ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నట్టు కమిటీ వెల్లడించింది. ఏడో తేదీ తర్వాత ఇంటర్వ్యూలు నిర్వహించబోమని స్పష్టం చేసింది.

శంషాబాద్ వద్ద ప్రైవేట్ బస్సు బోల్తా

పలువురు ప్రయాణికులకు గాయాలు

రంగారెడ్డి,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ప్రాంతం మదనపల్లి రోడ్డు వద్ద మంగళవారం ఉదయం బస్సు బోల్తాపడింది. ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తాపడడంతో 10 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు ఆస్పత్రివర్గాలు వెల్లడించాయి. బస్సు హైదరాబాద్ నుంచి చిత్తూరు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సును రోడ్డు పైనుంచి క్రేన్ సహాయంతో తొలగిస్తుండగా క్రేన్ కూడా బోల్తాపడింది. మరో పెద్ద క్రేన్ తీసుకొచ్చి రెండు వాహనాలను రోడ్డు పక్కకు తొలగించారు. దీంతో రెండు గంటల రహదారి భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

న్యాయవాది రాజీవ్ ధావన్‌పై వేటు!

న్యూఢిల్లీ, డిసెంబర్3(ఆర్ఎన్ఎ) : అయోధ్య బాబ్రీ మసీదు కేసులో సున్నీ వక్ఫ్ బోర్డు తరపున వాదించిన సీనియర్ అడ్వకేట్ రాజీవ్ ధావన్‌పై వేటు పడింది. ఆ కేసు నుంచి ఆయన్ను తొలగిస్తున్నట్లు జమాతే తరపున వాదిస్తున్న అడ్వకేట్ ఇజాజ్ మక్బూల్ తెలిపారు. మక్బూల్ తన ఫేస్‌బుక్‌లో ఈ విషయాన్ని చెప్పారు. రివ్యూ పిటిషన్‌లో ధావన్ ఉండరని చెప్పారు. తనను తొలగించడానికి కారణాలు సరిగా లేవని ధావన్ అన్నారు. ఇటీవల అయోధ్య కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తప్పుపడుతూ జమాతే ఉలేమా హింద్ రివ్యూ పిటిషన్ వేసింది. వాస్తవానికి ఆ కేసుకు కూడా రాజీవ్ ధావన్ వాదించాలి, కానీ ఆయన అందుబాటులో లేని కారణంగా మరో న్యాయవాదిని రిక్రూట్ చేస్తున్నట్లు జమాతే చెప్పింది. దీన్ని ధావన్ ఖండించారు. అయోధ్య కేసులో అయిదుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం ఇటీవల 40 రోజుల పాటు విచారించిన విషయం తెలిసిందే. ఆ కేసులో ముస్లింల తరపున రాజీవ్ ధావన్ సుమారు రెండు వారాల పాటు వాదించారు. ఆరోగ్యం కారణాలతో తనను తొలగించడం సరిగాలేదని ధావన్ అన్నారు.

భారత జలాల్లో చైనా నౌక..!

- వెనక్కి పంపించిన భారత్ నేవీ
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- భారత జలాల్లోకి రావాలంటే తగిన పర్మిషన్ ఉండాలి
- భారత నేవీ చీఫ్ అడ్మిరల్ కబీర్

న్యూఢిల్లీ, డిసెంబర్3(ఆర్ఎన్ఎ) : పోర్ట్ బ్లెయిర్ సమీపంలోని భారత జలాల్లో అనుమానాస్పద కార్యక్రమాలు సాగిస్తున్న ఓ చైనా నౌకను భారత నావికాదళం గమనించి, సమర్థవంతంగా వెనక్కి తిప్పిపంపింది. ఇటీవల ఈ సంఘటన జరిగినట్టు తాజాగా వెలుగుచూసింది. చైనా రీసెర్చ్ నౌక 'షి యాన్ 1' అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్‌లోని పోర్ట్ బ్లెయిర్ సమీపంలో భారత జలాల్లో రీసెర్చ్ పనులు సాగిస్తుండగా సముద్రజలాల నిఘా విమానం గుర్తించినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. వెంటనే భారత నావికాదళ యుద్ధనౌకను అక్కడికి తరలించారు. భారత జలాల్లోంచి వెంటనే వెళ్లిపోవాల్సిందిగా భారత నావికాదళ యుద్ధనౌక నుంచి హెచ్చరికలు జారీ అయ్యాయి. ఇండియన్ నేవీ హెచ్చరికలతో షి యాన్ 1 నౌక తిరుగుముఖం పట్టిందని, బహుశా చైనా వైపు వెళ్లి ఉండవచ్చని ఆ వర్గాలు తెలిపాయి. అండమాన్ నికోబార్ దీవుల్లో భారత కార్యకలాపాలపై చైనా నౌక గూఢచర్యానికి పాల్పడి ఉండవచ్చని కూడా నేవీ అధికారులు అనుమానిస్తున్నారు. భారత సముద్రతీర జలాలు, దానికి ఆవల ఏడు నేవీ యుద్ధనౌకలను చైనా ఆపరేట్ చేస్తున్నట్టు ఇటీవల ఇండియన్ నేవీకి చెందిన పి-81 మారిటైమ్ సర్వెయిలెన్స్ ఎయిర్‌క్రాఫ్ట్ కనిపెట్టింది.

ఇదిలాఉంటే ఉంటే మంగళవారం నౌకాదళ దినోత్సవం సందర్భంగా భారత నేవీ చీఫ్ అడ్మిరల్ కరంబీర్ సింగ్ ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. భారత నౌకాదళం సుమారు 44 సముద్ర దొంగల దాడులను తిప్పికొట్టిందన్నారు. యాంటీ పైరసీ ఆపరేషన్స్‌లో సుమారు 120 మంది పైరేట్లను పట్టుకున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా రక్షణ బ్జడెట్‌లో నేవీ కోటా తగ్గినట్లు నేవీ చీఫ్ చెప్పారు. 2012లో 18 శాతం ఉన్న షేర్.. 2018లో 12 శాతానికి పడిపోయిందన్నారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో చైనా పాగా వేస్తోందని, దానిపై నిఘా పెట్టినట్లు చెప్పారు. దీర్ఘకాల చర్యగా నేవీలో కనీసం మూడు భారీ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ నౌకలు ఉండాలని భావిస్తున్నట్లు కరంబీర్ తెలిపారు. కోస్టల్ గార్డు, ఇతర సెక్యూర్టీ ఏజెన్సీల సహకారంతో ఎటువంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. చైనా, పాక్ దేశాలు సంయుక్త నౌకా విన్యాసాలు నిర్వహించనున్నాయని, ఆ రెండు దేశాల యుద్ధ నౌకలు హిందూ మహాసముద్రంలో ఉన్నట్లు చెప్పారు. భారత జలాల్లోకి చైనాకు చెందిన షి యాన్ వన్ నౌక రావడాన్ని ఆయన తప్పుపట్టారు. ఆ నౌకను వెంటనే పంపించినట్లు చెప్పారు. ఒకవేళ భారత జలాల్లోకి రావలంటే తగిన పర్మిషన్ తీసుకోవాలన్నారు. 50 యుద్ధ నౌకలు, సబ్‌మెరైన్లు ప్రస్తుతం భారత నౌకాశ్రయాల్లో తయారవుతున్నట్లు తెలిరు. మన దగ్గర విమానాలు మోసుకువెళ్లే మూడు యుద్ధ నౌకలు ఉంటే మంచిదన్నారు. వాటిల్లో రెండు ఎప్పుడూ ఆపరేషన్‌లో ఉంటాయన్నారు.

ఎట్టకేలకు కొనుగొన్నారు!

- ల్యాండర్ విక్రమ్ జాడను కనుగొన్న నాసా
-రెండు డజన్ల ప్రదేశాల్లో పడిన విక్రమ్ శకలాలు
- తొలి శకలాన్ని కనుగొన్న షణ్ముగ సుబ్రహ్మణియన్
- ప్రకటించిన అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ
- రోజుకు 7నుంచి 8గంటలు స్కాన్‌చేశా
- నాసా రెండుఫోటోల ఆధారంగానే ఆ ప్రాంతాన్ని గుర్తించా
- ఔత్సాహిక ఖగోళ శాస్త్రవేత్త షణ్ముగ సుబ్రహ్మణియన్ వెల్లడి

వాషింగ్టన్, డిసెంబర్3(ఆర్ఎన్ఎ) : చంద్రుడి ఉపరితలానికి అతి సమీపంలోకి వెళ్లి కూలిన చంద్రయాన్-2లోని విక్రమ్ ల్యాండర్ జాడ ఎట్టకేలకు గుర్తించారు. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ వీటి శకలాలను కనిపెట్టింది. నాసాకు చెందిన లూనార్ రీకనైసాన్స్ ఆర్బిటర్(ఎల్ఆర్‌వో).. విక్రమ్ శకలాల వల్ల చంద్రుడి ఉపరితలంపై ప్రభావితమైన ప్రదేశాలను స్పష్టంగా గుర్తించింది. ఈ మేరకు చిత్రాలను తీసి పంపింది. విక్రమ్ శకలాలు దాదాపు కొన్ని కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న రెండు డజన్ల ప్రదేశాల్లో పడ్డట్లు గుర్తించింది. షణ్ముగ సుబ్రహ్మణియన్ అనే వ్యక్తి విక్రమ్‌కు సంబంధించిన తొలి శకలాన్ని కనుగొన్నట్లు నాసా ప్రకటించింది. విక్రమ్ కూలిన ప్రదేశానికి వాయువ్య దిశలో 750 మీటర్ల దూరంలో శకలాన్ని షణ్ముగ గుర్తించినట్లు పేర్కొంది. అనంతరం ఎల్ఆర్‌వో ప్రాజెక్టు బృందం ఇతర శకలాలను సైతం గుర్తించినట్లు నాసా పేర్కొంది. అక్టోబర్ 14, 15, నవంబర్ 11 ఈ చిత్రాలను తీసి ధ్రువీకరించినట్లు వెల్లడించింది. వాస్తవానికి విక్రమ్ సాఫ్ట్ ల్యాండింగ్ కోసం ముందుగా నిర్ధరించిన ప్రాంతాన్ని ఎల్ఆర్‌వో సెప్టెంబరు 17నే తన చిత్రాల్లో బంధించింది. ఆ సమయంలో ఆ ప్రాంతంలో చీకటిగా ఉండడంతో ల్యాండర్‌ని కచ్చితంగా గుర్తించలేకపోయారు. చిత్రాలు తీసిన సమయంలో విక్రమ్ దట్టమైన నీడలో ఉండే అవకాశం ఉందని అప్పట్లో ప్రకటించారు. అక్టోబర్‌లో వెలుతురు ఉండడంతో జాడను కచ్చితంగా కనుగొనడానికి సాధ్యమైంది. వాటిని మరింత పరిశోధించి అవి విక్రమ్ శకలాలే అని నిర్ధరించుకొని తాజాగా చిత్రాలు, వివరాలు వెల్లడించారు.

ల్యాండర్ విక్రమ్‌ను కనుగొన్నది భారతీయుడే..

చెన్నైకి చెందిన ఒక సాధారణ ఇంజినీరు షణ్ముగ సుబ్రహ్మణియన్ ఇచ్చిన ఆధారమే విక్రమ్ ల్యాండర్ జాడను కనుక్కోవడంలో అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా)కు కీలకమైంది. చివరికి నాసా విక్రమ్ జాడను గుర్తించింది. చెన్నైకి చెందిన షణ్ముగ సుబ్రహ్మణియన్.. ఒక సాధారణ మెకానికల్ ఇంజినీరు. అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తి ఉన్న వ్యక్తి. టెక్నికల్ ఆర్కిటెక్ట్‌గా పనిచేస్తున్నారు. అలాగే సాంకేతిక అంశాలపై బ్లాగ్ రాస్తుంటారు. ఇటు చంద్రయాన్-2తో గానీ, అటు నాసాతో గానీ ఇతడికి ఎలాంటి సంబంధం లేదు. అయితే విక్రమ్ జాడను నాసా కూడా కనుక్కోలేకపోవడం అతన్ని తీవ్ర నిరాశకు గురి చేసింది. మనమెందుకు ఓ ప్రయత్నం చేయొద్దని అనుకున్నారు. సవాల్‌గా స్వీకరించి లోతుగా అధ్యయనం చేయడం ప్రారంభించారు. విక్రమ్ ల్యాండర్.. విఫలమైన తర్వాత నాసా దాని జాడ కోసం తీవ్రంగా ప్రయత్నించింది. ఈ క్రమంలో లూనార్ రీకనైసాన్స్ ఆర్బిటర్(ఎల్ఆర్‌వో) కెమెరాతో తీసిన కొన్ని చిత్రాలను సెప్టెంబరు 17న విడుదల చేశారు. కానీ, అప్పుడు ల్యాండర్ దిగాల్సిన ప్రాంతంలో చీకటిగా ఉండడంతో నాసా ఎలాంటి ఆనవాళ్లను గుర్తించలేకపోయింది. కానీ షణ్ముగ అవే చిత్రాలను ఆధారం చేసుకున్నారు. విక్రమ్ ల్యాండర్ ప్రయోగానికి ముందు జులై 16న తీసిన చిత్రాన్ని.. సెప్టెంబరు 17న నాసా విడుదల చేసిన చిత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. దీనికోసం అతను ఎంతగానో శ్రమించారు. సాఫ్ట్‌వేర్ డెవలసింగ్‌పై కూడా పట్టు ఉండడంతో ఆ సాంకేతిక జ్ఞానం అతడికి ఎంతగానో ఉపయోగపడింది. నాసా చిత్రాల్ని పిక్సెల్ టు పిక్సెల్ అధ్యయనం చేశారు. ల్యాండర్ సంబంధాలు కోల్పోయినప్పుడు ఉన్న వేగం, ఎత్తు ఆధారంగా కొన్ని లెక్కలు వేసి అది దిగాల్సిన ప్రాంతం.. దాని పరిసరాలను అధ్యయనం చేశారు. లక్షిత ప్రదేశానికి 1కి.మీ దూరంలో ఉపరితలంపై మార్పులు ఉన్నట్లు గమనించారు. అదే విక్రమ్ జాడ అని భావించారు. తన అధ్యయనాన్ని ఆధారాలతో సహా నాసాకు మెయిల్ ద్వారా పంపారు. దీన్ని ఛాలెంజింగ్‌గా తీసుకున్న నాసా అక్టోబర్ 14, 15, నవంబర్ 11న ఎల్ఆర్‌వో ద్వారా మరికొన్ని చిత్రాలు తీసింది. ఈసారి వెలుతురు ఉండడంతో షణ్ముగ గుర్తించిన ప్రదేశంతో పాటు మరో 24చోట్ల మార్పులు ఉన్నట్లు నిర్ధరించుకున్నారు. అలా విక్రమ్ శకలాలు, అది కూలిన ప్రదేశాన్ని కచ్చితంగా గుర్తించగలిగారు.

సుబ్రహ్మణియన్ అధ్యయనం ఎంతో ఉపయోగపడింది -నోవా పెట్రో

ఇదిలా ఉంటే సుబ్రహ్మణియన్ అధ్యయనంపై నాసా ఎల్ఆర్‌వో ప్రాజెక్టు శాస్త్రవేత్త నోవా పెట్రో స్పందించారు. ఈ వ్యక్తి చేసిన అద్భుత అధ్యయనం మాకు ఎంతో ఉపయోగపడిందని, అతడికి ఎల్ఆర్‌వో ప్రాజెక్టుతో గానీ, చంద్రయాన్-2 మిషన్‌తో గానీ ఎలాంటి సంబంధం లేదుని కేవలం ఈ ప్రయోగంపై ఉన్న ఆసక్తితో మా సమాచారాన్ని వినియోగించుకొని ఉపరితలంపై మేం గుర్తించలేకపోయిన తేడాను గమనించగలిగాడని తెలిపారు. దీనికోసం అతను ఎంతో శ్రమించి ఉంటాడని నోవా పెట్రో తెలిపారు. అయితే విక్రమ్ శకలాలను తొలుత కనుగొన్న ఘనతను నాసా.. షణ్ముగానికే ఇచ్చింది. ఈ మేరకు అతడికి ఇ-మెయిల్ ద్వారా లేఖ కూడా పంపింది.

సిద్దిపేటలో టిఫిన్ - ట్యూషన్ కార్యక్రమం ప్రారంభం

సిద్దిపేట, డిసెంబర్ 3: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలిక పాఠశాలలో సత్యసాయి ట్రస్ట్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన టిఫిన్ - ట్యూషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు మంగళవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థినులందరికీ సాయంత్రం సమయంలో టిఫిన్ - ట్యూషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు.

సాయంత్రం పాఠశాలలోనే టిఫిన్ చేసి.. చదువుకోవాలని చెప్పారు. పది ఫలితాల్లో సిద్దిపేట రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవాలన్నారు. దిశపై జరిగిన అఘాయిత్యం చాలా బాధ కలిగించిందన్నారు హరీష్ రావు. తల్లిదండ్రుల వైఖరిలో మార్పు రావాలన్న మంత్రి.. మగ పిల్లలకు సంస్కారంతో కూడిన విద్యను అందించాలని సూచించారు. తల్లిదండ్రులు ఆడ పిల్లలపై కంటే మగ పిల్లలపై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. మగపిల్లలు ఏం చేస్తున్నారన్న విషయంపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా పెట్టి పర్యవేక్షిస్తుండాలని మంత్రి సూచించారు. టీవీ సీరియల్స్, మొబైల్ ఫోన్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలని మంత్రి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

మృతి చెందిన సత్యవాణి కుటుంబానికి పరిహారం

5లక్షల చెక్కు అందచేసిన మేయర్ బొంతు

హైదరాబాద్,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): బయోడైవర్సిటీ ఫ్లై ఓవర్ నుంచి కారు పల్టీ కొట్టిన ప్రమాదంలో మృతి చెందిన పసల సత్యవాణి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారాన్ని అందించింది. పశ్చిమ గోదావరి జిల్లా పెంటఎ్రాడుకు చెందిన సత్యవాణి కుమార్తె నాగప్రణీత పేరు మీద ఉన్న చెక్కును ఆమె మేనమామ చక్రవర్తి అందుకున్నారు. జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో చెక్కును అందజేశారు. ఇదే ప్రమాదంలో తుంటి ఎముక విరిగి కేర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అనంతపురం జిల్లాకు చెందిన కుబ్ర బేగం(23)కు వైద్య సేవల కోసం ఇప్పటికే రూ.3.50 లక్షలు చెల్లించామని మేయర్ తెలిపారు. ఆమె పూర్తిగా కోలుకునే వరకయ్యే ఖర్చులను జీహెచ్ఎంసీ తరపున భరిస్తామన్నారు. గత నెల 23న బయోడైవర్సిటీ వద్ద జరిగిన ప్రమాదంలో సత్యవాణి దుర్మరణం పాలయ్యారు. ఏడాదిగా మణికొండలో ఉంటున్న ఆమె కుమార్తె ప్రణీతతో కలిసి అద్దె ఇల్లు కోసమని, కూకట్‌పల్లిలోని బంధువులను కలిసేందుకు వెళ్లి ప్రమాదం బారిన పడ్డారు. కల్లెదుటే తల్లి సత్యవేణిని పొగొట్టుకున్న ప్రణీత (26) స్వల్ప గాయాలతో బయటపడింది. ఆరు నెలల క్రితం నగరానికి వచ్చి ఉద్యోగాన్వేషణలో ఉన్న అనంతపురం జిల్లా యువతి కుబ్ర బేగం తీవ్రంగా గాయపడి కోలుకుంటోంది. ఆటో డ్రైవర్ ముదావత్ బాలూ నాయక్(38) ఎడమ కాలి పాదం పూర్తిగా దెబ్బతింది.

మనం గ్రహించవలసిన పాఠం..?

నేటినిజం
బుధవారం 4-12-2019

తూర్పున బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ నుంచి బర్మా శ్రీలంక మాల్‌దీవుల మీదుగా పాకిస్తాన్‌లోని గ్వాడార్ వరకు విస్తరించి ఉన్న సముద్ర ప్రాంతమంతా చైనా నౌకాదళ విన్యాసాలకు స్థావరంగా మారి ఉంది... మన సముద్రపు సరిహద్దులకు ముప్పు ముంచుకొని వస్తోందన్నది మనం గ్రహించవలసిన పాఠం. అందువల్ల మనకు మరిన్ని యుద్ధ నౌకలు, గస్తీనౌకలు, విమాన వాహక యుద్ధనౌకలు, జలాంతర్గాములు, నౌకాదళంలో పనిచేసే యుద్ధవిమానాలు మరిన్ని అవసరమన్నది బహిరంగ రహస్యం. శత్రుదేశాల జలాంతర్గాములను సముద్ర ఉపరితలం నుంచి పసికట్టగల– సబ్‌మెరైన్ హంటింగ్– విమానాలను సేకరించుకొనడం అనివార్యమని నౌకాదళం వారు నిర్ధారించి ఉన్నారట. వీటిని దాదాపు ఇరవై రెండు వేల కోట్ల రూపాయల 'విదేశీయ వినిమయ ద్రవ్యం' వెచ్చించి అమెరికా నుంచి కొనుగోలు చేయాలట. అయితే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సమావేశం అయిన 'ఉపకరణ సేకరణ సంఘం'వారు గురువారం నాడు దాదాపు ఇరవై మూడువేల కోట్ల రూపాయల విలువైన 'సమర సామగ్రి'ని కొనడానికి సైనిక దళాలకు అనుమతినిచ్చారట! అందువల్ల ఇరవై రెండు వేల కోట్లకు పైబడి ఈ 'సబ్‌మెరైన్ హంటింగ్' విమానాలకు సరిపోతే మిగిలిన యుద్ధోపకరణాల కొనుగోలుకు నిధులు చాలవట. ఫలితంగా ఈ 'పి–81' రకం జలాంతర్గామి అన్వేషక యుద్ధవిమానాలను ఆరింటిని మాత్రమే కొనుగోలు చేయాలని 'రక్షణ సామగ్రి సేకరణ సంఘం' నిర్ధారించిందట. చైనా మూడువైపుల నుంచి సముద్ర జలాలలో మన దేశంపై గురిపెట్టి ఉన్న తరుణంలో మన నౌకాదళానికి నిధుల కొరత ఎందుకు ఏర్పడాలి? రక్షణ వ్యయాన్ని గణనీయంగా పెంచకపోవడం ఇందుకు ఏకైక కారణం...

పాకిస్తాన్‌లోని గ్వాడార్ ఓడరేవును చైనా నిర్వహిస్తోంది. ఇలా నిర్వహించడాన్ని బలూచిస్థాన్ ప్రాంతం ప్రజలు నిరసిస్తున్నారు. గ్వాడార్‌లో చైనా నౌకాదళం తిష్ఠవేయడం కేవలం మన దేశపు పడమటి తీరంపై గురిచూసి ఉండడం.. కానీ పాకిస్తాన్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా అవతరించాలని ఉద్యమిస్తున్న బలూచీస్థాన్ ప్రజలు తమగడ్డపై చైనా 'సైనికతిష్ఠ'వల్ల తమ ఉద్యమానికి ఎదురుదెబ్బ తగులుతుందని భయపడుతున్నారు.

పాకిస్తాన్ ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లో మన దేశపు వ్యతిరేకులను బహిరంగంగా రెచ్చగొడుతోంది, విద్రోహాన్ని పెంపొందిస్తోంది. బీభత్స జిహాదీ హంతకులను నిరంతరం ఉసిగొల్పుతోంది. ఇందుకు ప్రతిచర్య పాకిస్తాన్ బీభత్స ప్రభుత్వాన్ని శిక్షించడం. ఇందులో భాగంగా మన ప్రభుత్వం కూడ 'బలూచీస్థాన్'లోని స్వాతంత్ర్య ఉద్యమకారులకు సహాయం చేయడం అన్యాయం కాదు, అతార్కికం కాదు. కానీ మన ప్రభుత్వం ఆ పనికి పూనుకోకపోవడం యుగయుగాల హైందవ జాతీయ స్వభావానికి అనుగుణం! భారతదేశం నిరంతరం దురాక్రమణను ప్రతిఘటించడం చరిత్ర, దురాక్రమించిన చరిత్ర భారతదేశానికి లేదు. హైందవ జాతీయ స్వభావం ఇది. హిందూ మహాసముద్ర ప్రాంతంలో మన దేశాన్ని వ్యూహాత్మకంగా దిగ్బంధం చేయడానికి చైనా యత్నిస్తోంది.

హిందూ మహాసముద్ర ప్రాంతంతో చైనాకు ఎలాంటి సంబంధం లేదు. మాల్ దీవులలోను, శ్రీలంకలోను చైనా తిష్ఠవేయడం కేవలం భారత వ్యతిరేక చర్య. మాల్‌దీవుల ప్రభుత్వం శ్రీలంక ప్రభుత్వం గతంలో భారత వ్యతిరేక చర్యలను ప్రోత్సహించాయి.

ప్రస్తుతం మాల్‌దీవుల ప్రభుత్వం చైనా విస్తరణను అనుమతించడం లేదు. కొత్తగా ఎన్నికైన శ్రీలంక అధ్యక్షుడు గోతబయ రాజపక్ష కూడ శుక్రవారం ఢిల్లీలో 'మనతో మైత్రి'ని పెంపొందించుకొనే మాటలు మాట్లాడాడు! కానీ ఆఫ్రికా ఖండంలోని 'జిబౌటీ'లో సైతం సైనిక స్థావరం స్థాపించిన చైనా ప్రమాదం నానాటికీ తీవ్రతరం అవుతోందన్నది మనం గ్రహించదగిన పాఠం...

రైతునెత్తిన వాన పిడుగు

తడిసి ముద్దయిన ధాన్యం

వేలాది ఎకరాల్లో పంటలకు దెబ్బ

హైదరాబాద్,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): అన్నదాతపై మరోమారు పిడుగు పడింది. అకాల వర్షాలతో ధాన్యం తడిసి లబోదిబో మంటున్నాడు. మార్కెట్లకు తీసుకుని వచ్చిన, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షం కురిసింది. జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్, ములుగు, నారాయణపేట, నిజామాబాద్, పెద్దపల్లి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల వనపర్తి, వరంగల్ అర్బన్ జిల్లాల్లో సాధారణ వర్షపాతం కంటే అత్యధికంగా నమోదైనట్లు తెలిపింది. దాదాపు అన్ని చోట్ల కోతకు వచ్చిన పంటలు నేలకొరిగాయి. కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన దాన్యం తడిసిముద్దయింది. మార్కెట్‌కు తరలించిన ధాన్యం తడిసి ముద్దయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దాదాపు 7 వేల ఎకరాల్లో పరిపంట నీట మునిగింది. అత్యధికంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో 3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. పెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటు సుల్తానాబాద్, జూలపల్లి, ఎలిగేడు, ఓదెల, కాల్వ శ్రీరంపూర్, ధర్మారం, పాలకుర్తి, అంతర్గాం, రామగుండం, మంథని, ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో కోతకు వచ్చిన పంటలు నీట మునిగాయి. 30 వేల ఎకరాల్లో వరికోతలు చేపట్టాల్సి ఉండగా.. పెద్దమొత్తంలో పొలాల్లోనే పంట నేలకొరిగింది. కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లోని ధాన్యం 12 వేల క్వింటాళ్లు తడిసినట్లు అధికారులు తెలిపారు. అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కురిసిన వర్షానికి దాదాపు 7 వేల ఎకరాల్లో పంట నేల వాలింది. కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం కూడా తడిసిపోవడంతో రైతులు తీవ్రంగా నష్ట పోయారు. అటు ఖమ్మం నగర కేంద్రంతోపాటు సమీపంలోని మండలాల్లో తేలికపాటి వర్షం కురిసింది. దీంతో రెండు వేల ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. ఇక వరంగల్ రూరల్ జిల్లా పరకాల, నర్సంపేట, వర్ధన్నపేట, నియోజకవర్గాల్లోని ఆయా మండలాల్లో వర్షం కురిసింది. కల్లాల్లోని ధాన్యం తడిసింది. కొన్నిచోట్ల వరి పంట నేల వాలింది. ములుగు జిల్లాలో జల్లులు కురిసాయి.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కురిసిన వానలకు వరిపంట పూర్తిగా నేలవాలింది. జిల్లా కేంద్రంలోని ఓసీపీ–2 లో సోమవారం మూడు షిఫ్టుల్లో 5 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయినట్లు అధికారులు ప్రకటించారు. గణపురం మండలంలో 2.1 సెంటీమీటర్ల వర్ష పాతం నమోదైంది. అటు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 1.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. నారాయణపేట జిల్లా మరికల్‌లో మోస్తరు వర్షం కురిసింది. నల్గొండ జిల్లా లో పలుచోట్ల జల్లులు పడ్డాయి. సూర్యాపేట జిల్లా చివ్వెంల, పెన్‌పహాడ్, ఆత్మకూర్, ఎస్. తిరుమలగిరి, హుజూర్ నగర్, మఠంపల్లి మండలాల్లో జల్లులు కురిసాయి. జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డుకు 40 వేల 328 బస్తాల ధాన్యం రాగా.. అందులో కొంతమేర తడిసింది.

ఆర్టీసి కోసం కష్టపడతాం

సీఎం హామీతో భరోసా పెరిగింది

–ఆర్టీసీ ఉద్యోగుల వెల్లడి

ఆదిలాబాద్,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): ఆర్టీసీకి అండగా నిలిచి లాభాల్లో పయనించేలా చూస్తామని పలువురు ఆర్టీసీ కార్మికులు అభిప్రాయపడ్డారు. తమకు భరోసా కలిగిందని అన్నారు. తమను కన్నబిడ్డాల్లో ఆదరిస్తున్న సీఎం కేసీఆర్ సంస్థతో పాటు తమ బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేస్తున్నారని ఆర్టీసీ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమావేశంలో ప్రకటించిన నిర్ణయాలపై కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సంస్థను పరిరక్షించేందుకు పూర్తి సహకారం అందిస్తామని, ముఖ్యమంత్రి ఆదేశాలతో ముందుకు సాగుతామని తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఆర్టీసీ పరిరక్షణకు పాటుపడలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసీని లాభాలబాబులో పట్టించేందుకు పటిష్టమైన ప్రణాళికలు రూపొందిస్తున్నారని సిబ్బంది అంటున్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాలబాట పట్టించడంతో పాటు ఆర్టీసీ సిబ్బందికి అన్ని రకాల సౌకర్యాలను కల్పించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం ప్రగతిభవన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు జిల్లాలోని ఆర్టీసీ సిబ్బందిలో నూతన ఉత్తేజాన్ని నింపాయి. సంస్థ, సిబ్బంది శ్రేయస్సు కోసం చేపట్టే చర్యలకు తాము అన్ని విధాలుగా సహరిస్తామని, ఆత్మీయ సమావేశంలో సీఎం తీసుకున్న నిర్ణయాలు మరువలేమని వారు తెలిపారు. ఆదిలాబాద్, ఉట్నూర్ డిపోల్లో కలిసి 744 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ డిపో పరిధిలో 581 ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల ఉండగా రీజినల్ మేనేజర్ కార్యాలయంలో 28 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఉట్నూర్ డిపో పరిధిలో 135 సిబ్బంది, కార్మికులు ఉన్నారు. ప్రగతిభవన్‌లో జరిగిన సమావేశానికి అధికారులతో పాటు సిబ్బంది హాజరయ్యారు. ఈ సమావేశంలో సీఎం కేసీఆర్ డ్రైవర్లు, కండక్టర్‌లను కార్మికులుగా కాకుండా ఉద్యోగులుగా పిలువాలని సూచించగా, ఏ ఒక్క రూటులోనూ ప్రైవేటు బస్సులకు అనుమతులు ఇవ్వబోమని, ప్రతి ఏటా రూ.1000 కోట్లు కేటాయించ నున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, కార్మికుల కష్టపడి పనిచేసి ఏటా రూ.లక్ష బోనస్ తీసుకునే స్థితికి రావాలని కోరారు. ఆర్టీసీలో పనిచేసే కార్మికులు ఉద్యోగ విరమణ వయస్సు 58 సంవత్సరాలు నుంచి 60 ఏండ్లకు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. సమ్మె కాలంలో చనిపోయిన కుటుంబాలకు 8 రోజుల్లో ఉద్యోగాలు ఇవ్వాలని, రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియాల ఇస్తున్నట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులకు నైట్ డ్యూటీలు వేయవద్దని, ప్రతి డిపోల్లో 20 రోజుల్లో మహిళా ఉద్యోగుల కోసం మరుగుదొడ్లు, డ్రెస్ చేంజ్ గదులు నిర్మించాలని, వారికి ఇష్టమైన యూనిఫాం వేసుకునేలా వెసులుబాటు కల్పించాలన్నారు. వీటితో పాటు సిబ్బందికి వైద్యసేవలను మెరుగుపర్చడంతో పాటు, తల్లిదండ్రులకు ఉచిత బస్సుపాస్‌లాంటి పలు వరాలు ప్రకటించారు.

పెరుగుతున్న చలి తీవ్రత

–మన్యంలో మంచు దుప్పటి

ఆదిలాబాద్,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): ఆదిలాబాద్‌లో ఉమ్మడి జిల్లాలో చలి రుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతల గణనీయంగా పడిపోతున్నాయి. చలి కారణంగా సాయంత్రం 5 తరవాత బయటకు రాలేకపోతున్నారు. ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లో చలి పెరుగుతోంది. మంచు దుప్పటి కమ్మేయడంతో జాతీయ రహదారిపై ఉండే వాహనాలు ఉదయం 8 గంటలకు కూడా లైట్లను వేసుకొని వెళ్లాల్సి వస్తోంది.రోడ్లన్నీ రాత్రి 9 గంటలకే నిర్మాణుష్యంగా మారుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రావడం లేదు. ఒక వేళ వచ్చినా మంకీక్యాపులు, స్వెటర్లు ధరించి వస్తున్నారు.

ప్రతి ఏటా నవంబర్, డిసెంబర్, జనవరి నెలలో సాధారణంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఉత్తర భారత దేశం నుంచి దక్షిణ భారత దేశానికి శీతల గాలుల ప్రభావం ఉంటుంది. ఉత్తర భారత దేశంలో ప్రధానంగా రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్‌ల నుంచి చలిగాలులు వీస్తాయి. నెల రోజుల పాటు చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంటుందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు, అస్తమా వ్యాధి గ్రస్తులు చలి నుంచి రక్షణకు ఉన్ని దుస్తులు ధరించి జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

చట్టాలకు పదను పెట్టాల్సిందే!

హైదరాబాద్, డిసెంబర్ 3:దిశ అత్యాచారం..హత్యపై దేశవ్యాప్తంగా ఆందోళనతో పాటు ఆగ్రహం కూడా పెల్లుబుకుతోంది. మృగాళ్లకు తక్షణం ఉరిశిక్ష వేయాలన్నది దేశం మొత్తం మీద వస్తున్న డిమాండ్. అలాగే ఇలాంటి ఘటనలు జరక్కుండా చూడాలని, ఆడవాళ్ల వైపు కన్నెత్తిచూస్తే వణుకు పుట్టేలా కఠిన చర్యలు ఉండాలని దేశం యావత్తూ ముక్త కంఠంతో కోరుకుంటోంది. మహిళల పట్ల జరుగుతున్న అమానుషాల పట్ల ప్రజల్లో ఎంతగా వ్యతిరేక ఉందో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. పార్లమెంటు లోపాలా..దేశం మొత్తంగా దిశ అమానుష ఘటనతో ఇప్పుడు ప్రజలంతా ఆగ్రహంగా ఉన్నారు. నరరూప రాక్షసులను ప్రజలకు అప్పగిస్తే ఖతం చేస్తారని అన్నారు. వారిని కూడా అలాగే దిశ లాగే తగులబెట్టాలని కొందరు ఆవేశంగా అంటున్నారు. అసలు ఇలాంటి మృగాళ్లను నంపుంసకులుగా చేయాలని మరికొందరు కోరుతున్నారు. పార్లమెంటులో తమిళనాడుకు చెందిన ఓ ఎంపి ఈ డిమాండ్‌ను కూడా ప్రస్తావించారు. బహిరంగంగా కొట్టి చంపినా తప్పులేదన్న వారిలో మహిళలు ముందున్నారు. రాజ్యసభలో ఎంపి జయాబచ్చన్, నటి, ఎమ్మెల్యే రోజా తదితరులు కూడా ఇలాంటి డిమాండ్ చేస్తున్నారు. ఇదంతా ప్రజల్లో గూడుకట్టుకున్న ఆవేశంగా చూడాలి. అత్యాచారాలపై కఠిన చర్యలు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. నిర్భయ కేసు తరవాత నిర్భయ చట్టం తీసుకుని వచ్చినా దేశంలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. తామంతా స్వేచ్ఛా , భయం లేకుండా బజారులో నడవాలంటే కఠిన శిక్షలు ఉండాలని నారీలోకం నినదించింది. ఈ దశలో వివిధ దేశాల్లో అమలవుతున్న కఠిన చట్టాలను పరిశీలించి అమలు చేయాల్సిన బాధ్యత ఇప్పుడు కేంద్రంపై ఉంది. సింగపూర్, మలేషియా, చైనా, అరబ్ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, మరింత పదునుగా వాటిని అమలు చేసుకోవాల్సిన ఆగత్యం ఏర్పడింది. మార్పునకు ఇదే సమయం. దిశ కేసు దృష్ట్యా చట్టాలకు పదను పెట్టాలి.దిశ దారుణ ఉదంతంపై సోమవారం పార్లమెంట్‌లో చర్చ జరిగింది. పశు వైద్యురాలిపై జరిగిన పాశవిక లైంగికదాడి, హత్యను లోక్‌సభ, రాజ్యసభ అత్యంత ఆవేదనతో, ముక్తకం ఠంతో ఖండించాయి. నిందితులకు ఉరిశిక్ష విధించాలని పార్టీల కతీతంగా సభ్యులం దరూ డిమాండ్ చేశారు. దోషులకు 30 రోజుల్లోగా శిక్షపడేలా చట్టాన్ని తీసుకుని రావాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై లైంగికదాడులను నిరోధించడ ంతోపాటు దోషులకు వేగంగా శిక్షపడేలా కఠినచట్టాలు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పేర్కొన్నారు. లైంగికదాడి వంటి అమానవీయ కేసుల్లో దోషులను క్షమాభిక్షకు అనుమతించే విషయంపై పునరాలోచించాలని రాజ్యసభ చైర్మన్ ఎం వెంకయ్యనాయుడు సూచించారు. మహిళలపై నేరాల నిరోధానికి కఠిన చట్టాలు తేవడంతోపాటు ప్రజల ఆలోచన విధానంలో కూడా మార్పులు రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. పశువైద్యురాలిపై లైంగిక దాడి, హత్యను పార్టీలకతీతంగా ఎంపీలం దరూ ముక్తకంఠంతో ఖండించారు. నిందితులకు ఉరిశిక్ష విధించాలని, శిక్షను సత్వరం అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల మహిళలపై లైంగిక నేరాలు పెరిగిపోతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. దోషులను నడి బజార్లో నిలబెట్టి కొట్టి చంపాలని ఎంపీ జయాబచ్చన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. నిందితులకు వేగంగా శిక్షపడేలా మరిన్ని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని, నిర్ణీత సమయంలోగా ఉరిశిక్ష అమలుచేయాలని పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. కుల, మత, ప్రాంతీయతలను దృష్టిలో పెట్టకోకుండా దోషులను వేగంగా, కఠినంగా శిక్షించాలని సూచించారు. డీఎంకే ఎంపీ పీ విల్సన్ మాట్లాడుతూ లైంగికదాడి కేసుల్లో దోషులను ఆపరేషన్ లేదా రసాయనిక చర్య ద్వారా నపుంసకులుగా మార్చేలా చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిర్భయ చట్టం తెచ్చిన తర్వాత కూడా ఇలాంటి దారుణాలు జరుగడం బాధాకరమ న్నారు. ఇలాంటి నేరాల్లో దోషులను మరింత కఠినంగా శిక్షించేలా చట్టాలను పటిష్ఠం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి జీ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఘటనల్లో నిందితులకు వేగంగా, కఠినంగా శిక్షపడేలా ఐపీసీ, సీఆర్‌పీసీ నిబంధనలను సవరించేం దుకు కేంద్రం సిద్ధంగా ఉన్నదన్నారు. ఈ మేరకు రాష్ట్రాలకు, పోలీస్ ఉన్నతాధి కారులకు లేఖలు రాశా మన్నారు. వివిధ రాజకీయ పార్టీల సలహాలు సూచనలు పరిగణనలోకి తీసుకుం టామని చెప్పారు. అలాగే న్యాయ పక్రియలో మార్పులపై ఆలోచించాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. న్యాయ, పోలీస్ వ్యవస్థల్లో ఎక్కడో లోపం ఉన్నదని, ఫలితంగా మహిళలపై నేరాలు ఓ సామాజిక వ్యాధిగా పరిణమించా యని వ్యాఖ్యానించారు. మహిళలపై నేరాలకు పాల్పడే వ్యక్తుల ఫొటోలను బహిరంగంగా ప్రదర్శించాలని, దీంతో వారు సమాజంలో భయంభయంగా తిరుగాల్సి వస్తుందని, ఇది ఇతరులకు గుణపాఠంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే దేశవ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలతో నిరసనలు వ్యక్తం చేశారు. ప్రజలు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లైంగికదాడి కేసుల్లో నిందితులను సమాజం ఛీకొట్టేలా,వారి పేర్లను బహిర్గతం చేయాలి. రేపిస్టులను ప్రజలమధ్యకు ఈడ్చుకొచ్చి నడిరోడ్డుపై కొట్టిచంపాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లైంగిక నేరాల నియంత్రణకు ప్రత్యేక వ్యవస్థతోపాటు పోలీస్ స్టేషన్లలో, ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల్లో వసతులు పెంచాలని డిమాండ్ చేశారు. మొత్తంగా ప్రలజ్లో ఉన్నాగ్రహాన్ని గుర్తించి తక్షణం చట్టాలను కఠినతరం చేయాలి. అలాగే ఇదే సమవేశాల్లో ఈ చట్టాలకు పదను పెట్టి ముందుకు సాగాలి. అప్పుడే దిశ లాంటి ఘటనలు జరక్కుండా చూడవచ్చు.

ఆర్టీసీ కార్మికులను అక్కున చేర్చుకున్నా తప్పేనా?

విమర్శలకు ఆస్కారం లేక విపక్షాల రుసరుసలు

మండిపడ్డ చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కరీంనగర్,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లడంతో పాటు, వాటిపట్ల ప్రజల్లో సానుకూలతతో విపక్షాలు ఏదో రకంగా ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాటు చేయాలని చూస్తున్నాయని చొప్పండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఆర్టీసీ కార్మికులకు సిఎం వరాలు ప్రకటించి వారిని అక్కున చేర్చుకోవడాన్ఇన కూడా జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. వారికి చెప్పుకోవడానికి ఏమీ లేక కెసిఆర్‌పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం రాజకీయ పార్టీల పరిస్థితి చూస్తుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలను విమర్శించే సాహసం చేయలేక పోతున్నాయని అన్నారు. రైతు బంధు, రైతు బీమా పథకాలను విమర్శిస్తే ప్రజలు దూరమవుతాయనే ఆందోళనలో ప్రతిపక్షాలున్నాయి. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై ఆ రోపణలు చేస్తే ఆడపడుచుల ఆగ్రహం తప్పదేమోనని సందిగ్ధ పరిస్థితిలో కాంగ్రెస్, బీజేపీ నాయకులున్నారు. ఆసరా పింఛన్లు, అమ్మ ఒడి పథకాలపై కూడా విమర్శలు చేయలేక మిన్నకుండి పోతున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను విమర్శించడం మానేసి, ఇతరపద్ధతుల్లో విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీ సమ్మెపై ముందే ఎందుకు స్పందించలేదని అంటున్నారని రవి అన్నారు. తెలంగాణలో అమలు చేయడానికి గొప్ప కార్యక్రమాలు ఏవీ విపక్షాలు చేపట్టలేకపోయాయని అన్నారు. ఇకపోతే వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్తు సరఫరాను సైతం అందిస్తోంది. రైతులు పంట పెట్టుబడులకు ఇబ్బందులు పడుతున్నారని భావించి సీఎం కేసీఆర్ రైతుబంధు పథకాన్ని తీసుకొచ్చారు. ఎకరాకు రూ.5 వేల చొప్పున రెండు పంటలకు రూ.10వేలను అందించారు. దీంతో పాటు ప్రతి రైతుకు రూ.5లక్షల బీమాను చేయించారు. రైతుబంధు, రైతుబీమా పథకాలు టీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో లేకున్నా అమలు చేశారు. ఇవి రైతుల ఆర్థిక కష్టాలను దూరం చేస్తున్నాయి. దీంతో రైతులంతా ఈ పథకాలను స్వాగతిస్తున్నారు. ఇప్పుడు ప్రతిపక్షాలు ఈ పథకాలను విమర్శిస్తే రైతుల ఆగ్రహానికి గురవుతామని భావించి.. ఈ పథకాలపై విమర్శలను మానేసి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలతో ప్రచారం చేస్తున్నారని అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆడ బిడ్డల తల్లిదండ్రులను ఆదుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టారు. మొదట్లో రూ.51వేల ఆర్థిక సాయాన్ని అం దించారు. పేద ప్రజల నుంచి ఈ పథకానికి విశేష ఆదరణ రావడంతో తదనంతరం ఆర్థిక సాయాన్ని రూ.75,116కు పెంచారు. అయినా పెళ్లి ఖర్చులకు ఇంకా సరిపోవడం లేదన్న విషయాన్ని గుర్తించి ఆర్థిక సాయాన్ని మొత్తంగా రూ.1,00,116కు పెంచారు. రేషన్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికీ వర్తింపజేశారు. ఈ పథకాల ద్వారా అందుతున్న ఆర్థిక సాయంతో పేద కుటుంబాల వారు నిశ్చింతంగా ఉన్నారని అన్నారు. ఇది పేదలకు వరంగా నిలిచిందన్నారు. అమ్మ ఒడి పథకంతో ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్లే వారికి రూ.30 వేలకు తక్కువ కాదు. ప్రభుత్వ దవాఖానాకు వెళ్తే సుఖ ప్రసవంతో పాటు ఆడ బిడ్డ పుడితే రూ.13వేలు, మగ బిడ్డ పుడితే రూ.12వేల ఆర్థిక సాయం అందిస్తున్నాయి. వీటితో పాటు తల్లీ బిడ్డల ఆరోగ్యానికి పలు రకాల వస్తువులతో కూడిన కిట్లను అందిస్తున్నారు. ఈ పథకాలను కూడా ప్రజలు ఆదరిస్తున్నారు. ఆసరా పింఛన్లను వృద్ధులు, వికలాంగులు, వితంతువులకే కాకుండా ఒంటరి మహిళలు, బీడీ కార్మికులకు వర్తింపజేస్తున్నారు. వీటితో అధికార పార్టీపై పింఛను దారుల్లో విశ్వాసం పెరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తుండడంతో ప్రతిపక్షాలు వాటిపై విమర్శలను కట్టిపెట్టక తప్పడం లేదన్నారు. ఇక సింగరేణి విషయంలోనూ విమర్శలకు తావు లేదనారు. వారికి అన్ని విధాలుగా అండగా నిలిచింది కేవలం సిఎం కెసిరఆ÷– మాత్రమేనని అన్నారు. టీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తోనే సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల సాధ్యం కావని అందరూ అనుకున్న క్రమంలో వాటిని మెడికల్ బోర్డు ద్వారా అమలు చేయించిన వ్యక్తి కేసీఆర్ అని గుర్తుచేశారు. మెడికల్ బోర్డులో గతంలో కేవలం 10నుంచి 15శాతం మంది మాత్రమే అన్‌ఫిట్ అయి వారి వారసులకు ఉద్యోగాలు లభించేవనీ, ఇప్పుడు 80శాతానికి పైగా కార్మికులు మెడికల్ అన్‌ఫిట్ అయి వారి కొడుకు లేదా అల్లుడికి ఉద్యోగం ఇప్పిస్తున్నారని, ఇది కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. సింగరేణి కార్మికులకు సొంతింటి కలను సాకారం చేస్తూ రూ.10లక్షల బ్యాంకు రుణంపై వడ్డీని చెల్లించే విధంగా నిర్ణయం తీసుకున్నామని వివరించారు. విపక్షాలుఅనవసరరాద్ధాంతం చేస్తూ విమర్శలుచేస్తే భంగపడేది వారేనని ఎమ్మెల్యే అన్నారు.

డిమాండ్ ఉన్న పంటలనే పండించేలా చర్యలు

ప్రజలకు అవసరమైన పంటలపైనే అధికారుల దృష్టి

వ్యవసాయరంగంలో మార్పులకు తెలంగాణ కసరత్తు

సేంద్రియ పద్ధతితో పాటు నేల స్వభావాన్ని బట్టి పంటలు

హైదరాబాద్,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో వ్యవసాయ విధానం మార్చడం ద్వారా పంటలను పండించాలని, ప్రజలకుఅవసరమైనపంటలను ప్రోత్సహించాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. దీంతో అటు రైతులకు గిట్టుబాటు అయ్యేలా ఇటు ప్రజలకు ఆహార కొరత తీర్చేలా వ్యవసాయ శాఖ ప్రణాళికలుసిద్ధం చేస్తోంది. ఇటీవలి కాలంలో వివిధ పంటలకు సంబంధించి చేపడుతున్నసదస్సులు, సమావేశాలను గమనిస్తే ప్రభుత్వ విధానాలు తెలుసుకోవచ్చు. తృణధాన్యాల పంటలను ప్రోత్సహించడం, పామాయిల్ రైతులను ప్రోత్సహించడం,సుగంధ ద్రవ్యాల పంటలకు వెన్నుతట్టడం, అలాగే పప్పులు తదితర అపరాల పంటలను పెంచేలా కృషి చేస్తున్నారు. కేవలంవరి,పత్తి పంటలతో రైతులు నష్టపోకుండా వారు వాణిజ్య పరంగా లాభాలు పొందేలా చేయాలని చూస్తున్నారు. ప్రజలకు అవసరమైన పప్పులు, అల్లంవెల్లుల్లి,ఉల్లిగడ్డ, ఇతర ధాన్యాలను పండించేలా ప్రయత్నాలు మొదలయ్యాయి. ఈ మేరకు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే విత్తన భాండాగారంగా తెలంగాణను బలోపేతం చేసేలా చూస్తున్నారు. నేల స్వభావాన్ని బట్టి పంటలు పండించేలా రైతులకు ప్రోత్సా

రేప్ బాధితురాలి పేరు బహిర్గతం చేయడం నేరం

గతంలోనే కీలక వ్యాఖ్యలుచేసిన సుప్రీం ధర్మాసనం

అత్యాచార బాధితురాలి పేరును ఆలస్యంగా దిశగా మార్చిన వైనం

న్యూఢిల్లీ,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): రేప్ బాధితురాలు మరణించారన్న విషయంతో సంబంధం లేదు. చనిపోయిన వారికి కూడా గౌరవం ఉంటుంది. చనిపోతే గౌరవం అక్కర్లేదని భావించడం భావ్యం కాదు' అని సుప్రీం కోర్టుకు చెందిన జస్టిస్ మదన్ బీ లోకుర్, జస్టిస్ దీపక్ గుప్తాలు గత డిసెంబర్‌లో 'నిపున్ సక్సేనా వర్సెస్ కేంద్ర హోం శాఖ' కేసులో భారతీయ శిక్షా స్మృతిలోని 228(ఏ) సెక్షన్‌కు స్పష్టమైన భాష్యం చెప్పారు. రేప్ బాధితురాలి పేరును కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా ఎట్టిపరిస్థితుల్లో పోలీసులుగానీ, మీడియాగానీ వెల్లడించరాదు. ఆమె ఎవరో సమాజంలో నలుగురికి తెలిసేలా ఆమె ఎక్కడ ఉంటున్నారో, ఏం చేస్తున్నారో, కనీసం కుటుంబసభ్యుల వివరాలను కూడా బహిర్గతం చేయరాదు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే రెండేళ్ల వరకు జైలు శిక్ష విధించవచ్చని ఐపీసీ 228 (ఏ) సెక్షన్ తెలియజేస్తోంది. బాధితురాలు చనిపోతే, మైనరయితే, బుద్ధి మాంద్యం ఉంటే పేరు వెల్లడించడానికి సమీప బంధువుల నుంచి లిఖితపూర్వక అనుమతి తీసుకోవాలని 228ఏ (2)(సీ) సెక్షన్ చెబుతోంది. 'దిశ అత్యాచారం-హత్య' కేసులో అటు పోలీసు వ్యవస్థ, ఇటు మీడియాతోపాటు మహిళా సంఘాలు కూడా ఈ నిబంధనను పూర్తిగా ఉల్లంఘించాయి. చాలా ఆలస్యంగా బాధితురాలి పేరును 'దిశ'గా మార్చాయి. ఆ పని ముందే చేయాల్సింది. ఢిల్లీ 'నిర్భయ' కేసులో ఆమె అసలు పేరేకాదు, కుటుంబం వివరాలను కూడా వెల్లడించ కుండా పోలీసులు, మీడియా ఎంతో సంయమనం పాటించాయి. నిర్భయ తల్లిదండ్రులు ఆ తర్వాత నిర్భయంగా మీడియా ముందుకు వచ్చినప్పుడే వారి వివరాలను బహిర్గతం చేశారు. ఇప్పటికీ 'నిర్భయ' అసలు పేరు సమాజానికి తెలియదు. లైంగిక దాడులకు సంబంధించిన కేసులను గోప్యంగా విచారించేందుకు ఐపీసీ 327 (2) సెక్షన్ జడ్జీలకు అధికారం ఇచ్చింది. ఈ విచారణలను కోర్టు అనుమతి లేకుండా మీడియా బహిర్గతం చేయరాదు. అలా చేస్తే శిక్షలు విధించే అధికారం కోర్టులకుంది. రేప్ బాధితులు దిగువ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ పైకోర్టుకు వెళ్లాలనుకున్నప్పుడు వారు మారు పేరును కూడా వాడుకోవచ్చు. ఈ కేసులకు సంబంధించిన వైద్య పరీక్షలు, డీఎన్ఏ పరీక్షల విషయంలోనే కాకుండా ఎఫ్ఐఆర్ విషయంలోనూ గోప్యత పాటించాల్సి ఉంటుంది. లైంగిక దాడుల నుంచి మైనర్లను రక్షించడం కోసం 2012లో తీసుకొచ్చిన 'ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్'లో కూడా ఈ నిబంధనలన్నింటిని పొందుపర్చారు. 'కథువా అత్యాచారం హత్య'లో ఈ నిబంధనలను అతిక్రమించి నందుకు సుప్రీం కోర్టు గత ఏప్రిల్ నెలలో దేశంలోని 12 మీడియా సంస్థలకు జరిమానాలు విధించింది. 'కోల్‌కతా పార్క్ స్ట్రీట్ గ్యాంగ్ రేప్' కేసులో బాధితురాలు తనకు జరిగిన అన్యాయంపై స్వయంగా మీడియా ముందుకు వచ్చారు. అలాంటప్పుడు అలాంటి వారి అనుమతితో పేరు, వివరాలు బహిర్గతం చేయవచ్చు. 'మన సమాజంలో లైంగిక దాడులకు పాల్పడిన నేరస్థులకన్నా ఆ దాడులకు గురైన బాధితులను నీచంగా చూస్తారు. అందుకని రేప్ కేసుల్లో ఇన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తోంది' అని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించడం ఇక్కడ గమనార్హం.

సింగిల్ సెల్స్ లో మానవ మృగాలు

ఇతర ఖైదీలతో ప్రమాదం ఉందని గ్రహించిన అధికారులు

హైదరాబాద్,డిసెంబరు3(ఆర్ఎన్ఎ): ఒక నిండుప్రాణాన్ని నిలువునా తీశామన్న పశ్చాత్తాపం ఏమాత్రం లేదు.. ఎలా దొరికిపోయామన్న షాక్ తప్ప. వెటర్నరీ డాక్టర్ హత్యాచార నిందితులు మహ్మద్ ఆరిఫ్, జొల్లు శివ, జొల్లు నవీన్, చింతకుంట చెన్నకేశవులు మనస్థితి ఇది! 14 రోజుల రిమాండ్‌పై చర్లపల్లి జైల్లో ఉన్న వీరిని అక్కడ వేర్వేరు చీకటి కొట్లలో అంటే సింగిల్ సెల్స్‌లలో బందీలుగా ఉంచారు. వీరిని జైలుకు తీసుకువచ్చినప్పుడు ఇతర ఖైదీలు వారిపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ తిట్ల దండకం మొదలు పెట్టడంతో వార్డర్లు పలు జాగ్రత్తలు తీసుకున్నారు. ఇతర ఖైదీల నుంచి వారికి హాని కలగకుండా భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆ నలుగురిని ఎట్టి పరిస్థితుల్లోనూ తోటి ఖైదీలతో కలవనివ్వకూడదని నిర్ణయించారు. అండర్ ట్రయల్ ఖైదీలు కావడంతో.. వారికి జైలులోని కర్మాగారాల్లో ఎలాంటి విధులు అప్పగించబోమని.. దానివల్ల వారు తోటి ఖైదీలను కలిసే అవకాశాలే ఉండవని వివరించారు. ఒక్కో నిందితుడినీ కనిపెట్టుకుని ఉండడానికి ఇద్దరేసి వార్డర్లను నియమించామని.. రోజుకు మూడు షిఫ్టుల్లో ఒక్కో నిందితుడిపై నిఘాకు ఆరుగురు చొప్పున మొత్తం 24మంది వార్డర్లు పనిచేస్తున్నారని చెప్పారు. శనివారం రాత్రి భోజనం అనంతరం వారిని సింగిల్ సెల్‌లోకి మార్చగా.. రాత్రంతా నలుగురూ నిద్ర పోకుండా గడిపారని సమాచారం. ఆదివారం ఉదయం వారికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రెండుసార్లు టీ ఇచ్చారు. ఆ మానవ మృగాల్లో తాము చేసిన నేరం పట్ల ఎలాంటి పశ్చాత్తాపం, ఆందోళన కూడా వారిలో కనబడలేదని సిబ్బంది వెల్లడించారు. వారిలో ఆత్మహత్య చేసుకునే ఉద్దేశంఉందేమో గుర్తించేందుకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రమాదకరంగా ఉండే రిమాండ్ ఖైదీలతో పాటు జైలు సిబ్బందితో గొడవపడే ఖైదీలను సింగిల్ సెల్స్‌కు మార్చడం చర్లపల్లి జైలులో తరచూ జరిగే పరిణామమే. తోటి ఖైదీల నుంచి హాని ఉన్న ఖైదీలను కూడా ఈ సింగిల్ సెల్స్‌కు మారుస్తుంటారు. పశువైద్యాధికారిపై పైశాచికత్వం ప్రదర్శించిన నలుగురు నిందితులను ఈ కారణంతోనే సింగిల్‌సెల్‌కు మార్చారు. చర్లపల్లి జైల్లో ఖైదీలను ఉంచేందుకు మూడు అంతస్తుల్లో మూడు బ్యారక్‌లు ఉంటాయి. ఒక్కో బ్యారక్‌లో నాలుగు నుంచి ఎనిమిది హాళ్లుంటాయి. ఒక్కో హాల్‌లో 16 నుంచి 30 మంది దాకా ఖైదీలుంటారు. జైలు వేళల్లో వారికి కేటాయించిన పనులు చేసుకొని వచ్చే ఖైదీలు ఈ హాళ్లల్లోనే నిద్ర పోతుంటారు. సింగిల్ సెల్స్ వీటికి భిన్నంగా ఉంటాయి. వీటిలో ముందు వైపు తలుపునకు కటకటాలు, వెనక వైపు దాదాపు 13 అడుగుల ఎత్తులోఒక వెంటిలేటర్ మాత్రమే ఉంటాయి. అందులోనే ఒక మూల కాలకృత్యాలు తీర్చుకునేందుకు వీలుగా గోడచాటుగా ఉండే బాత్‌రూం మాత్రమే ఉంటుంది. జైలులోని ఇతర విషయాలేవీ వీరికి తెలిసే అవకాశం ఉండదు. సమయానికి టిఫిన్, టీ, భోజనం మాత్రం అందిస్తారు. చీకటి కొట్టులాంటి సింగిల్ సెల్‌లోని ఖైదీలు ఎలాంటి అఘాయిత్యానికి, ఆత్మహత్యా యత్నానికి పాల్పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటారు. స్పూను, గ్లాసు, ప్లేటు లాంటివే కాకుండా బాత్‌రూంలో కనీసం బకెట్ కూడా ఉండకుండా చూస్తారు. కారిడార్‌లో ఉండే విద్యుత్ దీపమే వారికి రాత్రి వేళ గుడ్డి వెలుగునిస్తుంది. ప్రస్తుతం నిందితులు ఉన్న మహానది బ్యారక్‌లోని సింగిల్‌సెల్స్‌లోనే గతంలో మొద్దు శ్రీను హత్య కేసులో నిందితుడైన ఓంప్రకాష్‌ను ఉంచారు. నిందితుల్లో ఒకడైన చెన్నకేశవులుకు మూత్రపిండాల సమస్య ఉన్నట్లు జైలు వైద్యులు నిర్ధారించారు.

'దిశ' అత్యాచార నిందితులను శిక్షించాలి

- పార్లమెంట్ గాంధీ విగ్రహం వద్ద టీకాంగ్రెస్ ఎంపీల ధర్నా

న్యూఢిల్లీ, డిసెంబర్3(ఆర్ఎన్ఎ) : 'దిశ' అత్యాచార నిందితులను శిక్షించాలంటూ.. పార్లమెంట్ భవన్ వద్దనున్న గాంధీ విగ్రహం దగ్గర తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు సోమవారం ధర్నా చేశారు. ఇంతటి దారుణానికి పాల్పడ్డ వ్యక్తులను కఠినంగా శిక్షించాలంటూ ఎంపీలు రేవంత్, ఉత్తమ్, కోమటిరెడ్డి, కుంతియా, ఎం ఏ ఖాన్ లు డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. బాధితురాలి ఆచూకీకోసం ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి ఉంటే ఈ దారుణం జరిగేది కాదని అన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చట్టాలు తీసుకరావాలని, నిందితుల్ని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ విషయంపై పార్లమెంటులో చర్చ లెవనెత్తుతామని అన్నారు. నిర్భయ ఘటన జరిగి ఏడు సంవత్సరాలు అయిన ఇంకా నిందితులకు శిక్ష పడలేదని మరో ఎంపీ రేవంత్ రెడ్డి అన్నారు. ఆ ఘటనలో నిందితులకు ఎలాంటి శిక్ష పడకపోవడం వల్లనే దేశంలో రోజుకో అత్యాచారం జరుగుతున్నదని అన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందన విచిత్రంగా ఉందని, రాత్రి ఎనిమిది గంటల తర్వాత మహిళలను బయటకు పోవద్దని ఆయన ఎలా చెబుతాడని ప్రశ్నించారు. దానికి బదులుగా మగవారినే రాత్రి ఎనిమిది తర్వాత ఇంట్లో మూసివేస్తే బాగుంటుందని సీఎం కు సూచించారు. ఈ అత్యాచార ఘటనపై రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఘటనపై బాధ్యత రాహిత్యంగా మాట్లాడారన్నారు. బుద్ధి ఉన్నవాడు ఎవరూ రాత్రి ఎనిమిది తర్వాత మహిళలను బయటకు పోవద్దు అని చెప్పరని సీఎంని ఉద్దేశించి అన్నారు. రాత్రి వేళ్లలో ఉద్యోగాలు పూర్తయిన తరువాత ఇళ్లకు చేరేవారికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలోనే రక్షణ కల్పించాలని ఉత్తమ్ డిమాండ్ చేశారు.

ఆర్టీసీ విషయంలో ద్వంద్వ ప్రమాణాలు: కటకం

కరీంగనర్,డిసెంబర్3(నేటినిజం ప్రతినిధి): ఆర్టీసీ కార్మికుల సమ్మె సందర్భంగా అటు న్యాయ వ్యవస్థను, ఇటు కార్మికులను మోసం చేసి ముప్పై మంది ఆర్టీసీ కార్మికుల ఆత్మహత్యలకు సీఎం కేసీఆర్ కారణమయ్యారని డిసిసి అధ్యక్షుడు కటకం మృత్యుంజయం ఆరోపించారు. ఆర్టీసీపై 53 రోజుల సమ్మలో మాట్లాడకుండా వారిని కఠినంగా అణచివేసి, ఆర్టీసీ కథకు కంచికి చేరిందని చెప్పిన మాట వాస్తవం కాదా అన్నారు. ముందే ఆర్టీసీ కార్మికులతో చర్చించి ఉంటే బలిదానాలు ఆగేవన్నారు. దనీఇకి ఎవరు బాధ్యులో చెప్పాలన్నారు. సమ్మె సమయంలో ప్రభుత్వం వద్ద డబ్బులు లేవంటూ కోర్టును మోసం చేసిన కేసీఆర్‌కు రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ప్రభుత్వం వద్ద రూపాయి లేదని కోర్టుకు తెలిపిన కేసీఆర్.. ఇప్పుడెలా వేల కోట్ల వాగ్దానాలు చేస్తున్నారని ప్రశ్నించారు. ముందుగానే ఈ వాగ్దానాలు చేస్తే ముప్పై మంది ఆర్టీసీ కార్మికుల ప్రాణాలు దక్కేవి కదా అని పేర్కొన్నారు. ఆర్టీసీ సమ్మెపై ముందు ఒక మాట తరవాత మరోమాట మాట్లాడడం కెసిఆర్‌కే చెల్లిందన్నారు. ఇకపోతే నగరంనడిబొడ్డున్నే మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.

ఈ అడ్డాల వద్ద జర భద్రం

మందుబాబులకు అడ్డాగా మారిన ప్రాంతాలు

కొరవడిన పోలీసుల పర్యవేక్షణ

షాద్‌నగర్,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): మహిళలను దారుణంగా హతమార్చి షాద్‌నగర్ ప్రాంతంలో పడేసి పోవడం, మహిళలపై అత్యాచారాలు చేసి హత్యలు చేయడం వంటి సంఘటనలు విచ్చలవిడిగా పోటు చేసుకుంటున్నాయి. దిశ ఘటనతో గతంలో జరిగిన అనేక ఘటను గుర్తుకు వస్తున్నాయి. అయితే వివిధ ప్రాంతాల నుండి మహిళలను ఇక్కడికి తీసుకొచ్చి అత్యాచారం హత్య చేసిన సంఘటనలు షాద్‌నగర్ ప్రాంతం ప్రజల మనస్సుల్లో ఇంకా మెదులుతూనే ఉన్నాయి. పోలీసులు ఇకనైనా మేలుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చటాన్‌పల్లి శివారులో 44వ జాతీయ రహదారి కిందే పాశవిక దుర్ఘటన జరిగింది. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే రహదారి ఇది. సంఘటనా స్థలానికి కొద్ది దూరంలోనే బైపాస్ కూడలి, హోటళ్లు, దాబాలు ఉన్నాయి. ఈ రహదారి పై పోలీసుల పెట్రోలింగ్ వాహనాలు తిరుగుతూనే ఉంటాయి.

కాని కింద జాతీయ రహదారి పక్కన ఉన్న సర్వీస్ రోడ్డు, ఇక్కడ ప్రాంతాలు అత్యంత నిర్మానుష్యంగా ఉంటాయి. ఈ సర్వీసు రోడ్డు ఇరువైపులా మొత్తం ముళ్లు, కంప చెట్లు ఉంటాయి. కొత్తూరు దాటిన తర్వాత జాతీయ రహదారి పై షాద్‌నగర్ వరకు బైపాస్ గుండా సీసీ కెమెరాలు లేక పోవడంతో నిఘా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. రాత్రి వేళల్లో స్తంభాలకు కనీసం వీధి లైట్లు కూడా లేక పోవడం పలు అనర్థాలకు కారణం అవుతోంది. నిరంతం పెట్రోలింగ్ వ్యవస్థను కొనసాగించడం, సర్వీసు రోడ్లను అభివృద్ధి చేయడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వార ప్రమాదాలను నివారించేందుకు అవకాశం ఉంది. 'జస్టిస్ ఫర్ దిశ' ఘటన షాద్‌నగర్ ప్రాంతానికి భాగస్వామ్యం ఉండటం ఆందోళన కలిగిస్తోంది. అయితే గతంలో 2007లో షాద్‌నగర్ ప్రాంతంలో 11 మహిళలు దారుణ హత్యకు గురయ్యారు. వరుస హత్య సంఘటనలు పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేశాయి. అప్పట్లో ఈ సంఘటలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం అయ్యాయి. వరుస హత్య కేసుల మిస్టరీని చేదించేందుకు పోలీసులు ఎంతో శ్రమించాల్సి వచ్చింది. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో శ్రీశైలం హైవే రోడ్డు నుంచి ఆర్‌సీఐ రోడ్డులో ప్రభుత్వ భూములతో పాటు, అటవీ భూములు విస్తరించాయి. ఈ భూములు జనావాసాల కు దూరంగా ఉండటంతో అసాంఘిక కార్యకలాపాలకు వేదికలుగా మారాయి. నిత్యం హైదరాబాద్ నుంచి యువత ఈ రోడ్డు నుంచి రావిర్యాలలో ఉన్న వండర్‌లాకు పర్యటన కోసం వస్తూ ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. గతేడాది ఇక్కడ ఓ మహిళను గుర్తుతెలియని వ్యక్తులు అత్యాచారం చేసి అంతమొందించారు. అప్పటి నుంచి ఈ రోడ్డు వెంట వెళ్లాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. ముఖ్యంగా రాత్రి వెళ్లడమంటే.. సాహసం చేయడమే. ఇటువంటి భయానక పరిస్థితులు ఉన్నా పోలీసులు పెద్దగా నిఘా పెట్టకపోవడం విమర్శలకు దారితీస్తోంది. ఇకపోతే శంషాబాద్ పట్టణం పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డూఅదుపూ లేదు. పట్టణం చుట్టూ విస్తరించిన వెంచర్లన్నీ దాదాపుగా మదుబాబులకు కేంద్రాలుగా మారుతున్నాయి. కొన్ని వెంచర్ల చుట్టూ ప్రహరీలు, అందులో ఓ గది నిర్మించి గాలికి వదిలేస్తున్నారు. ఇటువంటి వెంచర్లలో జులాయిలు జల్సాలు చేస్తున్నారు.సింప్లెక్స్ ఉన్న నిర్మానుష ప్రాంతంలో నిత్యం మందుబాబులకు అడ్డాగా మారుతోంది. రాళ్లగూడ, తొండుపల్లి, ఊట్‌పల్లి, సిద్ధులగుట్ట మార్గం, కొత్వాల్‌గూడ, హుడా కాలనీల్లో మద్యం తాగిన సందర్భంలో అనేకసార్లు గొడవలు జరిగాయి. శంషాబాద్ పట్టణం నుంచి నర్కూడ వైపు వెళ్లే దారిలో వెంచర్లలో నిత్యం మందు బాబులు తిష్ట వేస్తుంటారు. గగన్‌పహాడ్ ట్రాన్స్‌జెండర్లకు అడ్డాగా మారింది. చీకటి పడితే ఇక్కడ చాలు పదుల సంఖ్యలో ట్రాన్స్‌జెండర్లు దారి వెంట రాకపోకలు జరిపేవారిని ఆకర్షిస్తూ జుగుప్సాకరంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రహదారి పక్కనే ఓ మూతబడిన మద్యం కంపెనీకి చెందిన ఖాళీ స్థలంలో అన్ని కార్యకలాపాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. నగర శివారు ప్రాంతమైన తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో నాగార్జునసాగర్ రహదారిపై గల మాసాబ్ చెరువు కట్ట మందుబాబులకు అడ్డాగా మారింది. చీకటి పడిందంటే చాలు ఇక్కడ బహిరంగంగానే మద్యం తాగుతున్నారు. రాత్రి 10 గంటల వరకు ఇదే పరిస్థితి. ముఖ్యంగా వాహనాలను రోడ్డు పక్కన నిలిపి మద్యం తాగడం ఇక్కడ నిత్యం జరిగే తంతు. ఈ చెరువు తూము వద్ద గల రాతి కట్టడంపై పొద్దుపోయేవరకు యువతీ యువకులు అక్కడే కాలక్షేపం చేస్తుంటారు. కట్టపై అంతంత మాత్రంగానే పోలీసుల గస్తీ ఉంటుంది. కొన్ని సార్లు అక్కడి నుంచి పెట్రోలింగ్ వాహనాలు వెళ్లినా.. మద్యం సేవిస్తున్న వారిని ఏమనక పోవడం గమనార్హం. ఇబ్రహీంపట్నం పట్టణంలోని పాత బస్టాండ్ గోదాముల్లో, పాత పోలీస్ స్టేషన్, వినోభానగర్‌లో అసంపూర్తిగా నిర్మాణం నిలిచిన డిగ్రీ కళాశాల భవనాలు ఆసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారాయి. పోకిరీలు, మందుబాబులు, పేకాటరాయుళ్ళు, గంజాయి తీసుకునేవాళు ఇక్కడే తిష్ట వేస్తున్నారు. డిగ్రీ కళాశాలలో మద్యం బాటిళ్ళు, పేకాట కార్డులు దర్శనమిస్తున్నాయి. పాత బస్టాండ్ గోదాంల వద్ద ఉదయం నుంచి బైక్‌లు అడ్డంగా పార్క్‌చేసి గంటల తరబడి అక్కడే టైంపాస్ చేస్తున్నారు. మందుబాబులు, పోకిరీలు రాత్రిళ్ళు బైరాయిస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

మహారాష్ట్రలో కలకలం సృష్టిస్తున్న 40వేల కోట్ల నిధులు

కేంద్రానికి తిరిగి పంపించేందుకే సిఎం అయిన ఫడ్నవీస్

బిజెపి కర్నాటక ఎంపి హెగ్డే వ్యాఖ్యలతో దుమారం

వివరణ ఇవ్వాలని శివసేన,కాంగ్రెస్‌ల డిమాండ్

అలాంటిదేమీ లేదన్న మాజీ సిఎం ఫడ్నవీస్

ముంబై,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): మహారాష్ట్ర రాజకీయాల్లో తలెత్తిన అనూహ్య పరిణామాలపై బీజేపీ ఎంపీ అనంతకుమార్ హెగ్డే చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవిస్ హడావిడిగా ప్రమాణం చేయడం వెనుక పెద్ద డ్రామా దాగి ఉందని, మహారాష్ట్ర ప్రభుత్వ ఖజానాలోని రూ. 40వేల కోట్ల కేంద్ర నిధులను కాపాడి.. తిరిగి కేంద్రానికి అప్పగించేందుకే ఫడ్నవిస్ సీఎంగా ప్రమాణం చేశారంటూ హెగ్డే విస్మయపరిచే వ్యాఖ్యలు గుప్పించారు.నిత్యం వివాదాల్లో ఉండే ఈ కర్ణాటక ఎంపీ.. శనివారం తన నియోజకవర్గం ఉత్తర కన్నడలోని యెల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర నిధులను సురక్షితంగా మళ్లీ కేంద్రానికి చేర్చడానికి ఫడ్నవిస్‌కు 15 గంటల సమయం పట్టిందని చెప్పుకొచ్చారు. దీంతో ఇప్పుడా నిధుల వ్యవహారంపై అధికార శివసేనతో పాటు, కాంగ్రెస్ కూడా వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. మహారాష్ట్ర రాజకీయాల్లో తన మూడు రోజులపాలనకు సంబంధించి వస్తున్న ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. సోమ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇదంతా పూర్తిగా అసత్య ఆరోపణ అని ఫడ్నవీస్ అన్నారు. తన మూడు రోజుల పాలనలో ఎలాంటి నిధులను కేంద్రానికి తిప్పి పంపలేదని ఆయన చెప్పారు. బుల్లెట్ రైలు విషయంలో భూసేకరణ చేయడం మినహా మహారాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో మరేమీ లేదని తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం కానీ.. అలాంటి హామీని మహారాష్ట్ర ప్రభుత్వం స్వీకరించడం కానీ జరగ లేదన్నారు. కాగా, గతంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవిస్ హడావిడిగా ప్రమాణం చేయడం వెనుక పెద్ద డ్రామా దాగి ఉందని.. '80 గంటలు ముఖ్య మంత్రిగా ఉండి.. మహారాష్ట్ర ప్రభుత్వ ఖజానాలోని రూ.40 వేల కోట్ల నిధులను కాపాడి.. తిరిగి కేంద్రానికి అప్పగించారని అనంతకుమార్ హెగ్డే వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బీజేపీ ఎంపీ అనంతకుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాల్లో పెనుదుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. బీజేపీ నేత అనంత కుమార్ హెగ్డే ఆరోపణలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించాలని కాంగ్రెస్ సీనియర్ నేత రణదీప్ సూర్జేవాలా డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం జటిల సమస్యలను సృష్టిస్తోందన్న వ్యాఖ్యలకు బలం చేకూర్చేవిధంగా హెగ్డే వ్యాఖ్యలు న్నాయని, మహారాష్ట్ర వ్యతిరేకతను ఈ చర్య బయటపెట్టిందని ఆయన మండిపడ్డారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. నలబై వేల కోట్లు రైతులు, సంక్షేమం కోసం కేటాయించారని, అలాంటిది కుట్ర ద్వారా వాటిని వెనక్కి పంపాలని చూస్తున్నారని, దీనిపై వెంటనే ప్రధాని సమాధానం చెప్పా ల్సిందేనని సూర్జేవాలా డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ అనంతకుమార్ హెగ్డే చేసిన సంచలన వ్యాఖ్యలపై సంజయ్‌రౌత్ స్పందిం చారు.ఇలా చేయడం అనేది మహారాష్ట్రకు ద్రోహం చేయడమే అవుతుంది' అంటూ సంజయ్‌రౌత్ ట్వీట్ చేశారు. మహారాష్ట్రలో శివసేన, కాంగ్రెస్, ఎన్సీపీ కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమయ్యాయని తమకు తెలిసిన వెంటనే అప్పటికే రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన రూ.40 వేల కోట్ల నిధులు దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని, వాటిని కాపాడాలనే ఉద్దేశంతోనే ఫడ్నవీస్ తో హడావిడిగా ప్రమాణస్వీకారం చేయించారన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆ నిధులను తిరిగి కేంద్రానికి బదలాయించారని వ్యాఖ్యానించారు.

మార్కెట్లకు జోరుగా ధాన్యం రాక

ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా గట్టి చర్యలు

మారుమూల ప్రాంతాల్లోనే కొనుగోలు కేంద్రాలు

జియోట్యాగ్‌తో నిరంతర పర్యవేక్షణ

హైదరాబాద్,డిసెంబర్2(ఆర్ఎన్ఎ): రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు ముమ్మరం అయిన వేళ పక్కరాష్ట్రాల నుంచి మార్కెట్లకు ధాన్యం రాకుండా గట్టి చర్యలు తీసుకున్నారు. ఇలా అన్ని జిల్లాల్లో ఈసారి ధాన్యం సేకరణ కార్యక్రమాలు ఏ రకమైన ఇబ్బందులు రాకుండా నిర్వహిస్తున్నామని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. అయితే కొందరు పక్కరాష్ట్రాల నుంచి రైతుల ముసుగులో ధాన్యాన్ని తీసుకు వస్తున్న విషయం తెలిసిం సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీ నిర్వహిస్తున్నామని పౌరసరఫరాలశాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యంసేకరణ కార్యక్రమం చురుగ్గా జరుగుతోందన్నారు. ధాన్యం సేకరణలో రైతులకు ఏవిధమైన సమస్య వచ్చినా వెంటనే అధికారులను సంప్రదించాలని అన్నారు. అంతేకానీ మధ్యవర్తులను ఆశ్రయించరాదని చెప్పారు. ఖరీఫ్ సీజన్‌లో పండిన వరిధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకు వస్తున్న రైతులకు మద్దతు ధరకల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. రైతులు ఉత్పత్తిచేసిన ధాన్యం ఆఖరు గింజన వరకూ కొనుగోల చేస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. తాజాగా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలంటే వారికి రవాణా భారం అవుతున్ననేపథ్యంలో ఇక నేరుగా రైతుల వద్దకే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తున్నారు. రైతులకు చేరువగా, పంట పొలాల చెంతనే సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా వాటిని అధికారికంగా జియోట్యాగింగ్ పక్రియను చేపడుతున్నారు. తద్వారా సాంకేతిక పరంగా కూడా ఎటువంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నట్టు పౌరసరఫరాలశాఖ డిటీ మాచన రఘునందన్ తెలిపారు. ఎక్కడో సుదూర ప్రాంతాలకు వె ళ్లే వ్యయ ప్రయాసాలు లేకుండా సాధ్యమైనసంఖ్యలో ప్యాడి, ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లను నెలకొల్పి కనీస మద్దతు ధరను గరిష్టంగా రైతాంగం చేరువలోనే అందుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. తాజాగా మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ మండలంలోని లడాయిగడ్డలో గిరిజన సహకార సంస్థ(జీసీసీ) ఆధ్వర్యంలో ధాన్యం సేకరణ సెంటర్‌ను జియోట్యాగ్ చేసినట్లు పౌరసరఫరాలశాఖ డిప్యూటీ తహసిల్దార్ మాచన రఘునందన్ తెలిపారు. గతంతో పోలిస్తే ఈసారి ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటు కూడారికార్డుస్థాయిలో జరిగాయి. ఒక్కోజిల్లాకు 45 నుంచి 60 వరకూ సేకరణ కేంద్రాలను ఏర్పాటుచేశారు. అవసరమైతే మరిన్ని కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంటేలా ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలిపారు. గత సంవత్సరంలో ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి మొత్తం 62లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యాన్ని సేకరిస్తే ఈసారి రికార్డుస్థాయిలో 92లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరించే అవకాశం ఉందని ఇప్పటికే పౌరసరఫరాలశాఖ అధికారులు వెల్లడించారు. ఈసారి రైతులకు కనీస మద్దతుధర కూడా పెంచారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాల్‌కు 1835 రూపా

ఆనందోత్సాహాల్లో ఆర్టీసీ కార్మికులు

మధిర డిపో వద్ద కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం
కెసిఆర్ నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలన్న జడ్పీ ఛైర్మన్

ఖమ్మం,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): ఆర్టీసీ కార్మికులతో ముఖ్యమంత్రి కెసిఆర్ జరిపిన చర్చలతో కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ కోర్కెలను నెరవేర్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ మధిర బస్ డిపో వద్ద ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక పక్షపాతి అన్నారు.

కార్మికులు అడిగిన కోరికలనే కాకుండా మరిన్ని అవకాశాలను వారికి కల్పించారని అన్నారు. భవిష్యత్తులో కూడా కార్మికులకు మరింత అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు.సీఎం కేసీఆర్ ఆర్టీసీ మనుగడ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇప్పటి నుంచి ఆర్టీసీ మనుగడ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని సీఎం కేసీఆర్ సూచించారు. ప్రతి గ్రామంలో ఆర్టీసీ బస్సు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక ఇప్పటి నుంచి నష్టాల సంగతీ పక్కనపెట్టి లాభాలు ఏవిధంగా రాబట్టుకోవాలో అన్వేషించాలని సూచించారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం నుంచి రూ. 1000 కోట్ల బ్జడెట్‌ను కేటాయిస్తామని, దాంతో పాటు ఆర్టీసీ ఆదాయం కూడా తోడు కావడంతో సంస్థ లాభాల్లో ఉండే అవకాశం ఉందని సీఎం కేసీఆర్ సూచించారు. ప్రతి సంవత్సరం ఆదాయాన్ని పెంచుకుంటా పోతే ఆర్టీసీ సంస్థ లాభాల్లో ఉంటుందని, దాంతో దేశంలో తెలంగాణ ఆర్టీసీకి మంచి పేరు వస్తుందని సూచించారు. సీఎం కేసీఆర్ చెప్పిన విధంగా తాము పనిచేస్తామని ఉద్యోగస్తులు, అధికారులు అన్నారు. వారికి అండగా ఉంటామని జడ్పీ ఛైర్మన్ కమల్ రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండెం లలిత,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి చిత్తారి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు దేవిశెట్టి రంగా రావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, భరత్ విద్యాసంస్థల అధినేత భరత్ వెంకట్ రెడ్డి, వెలగపూడి శివరాం ప్రసాద్, మొండితోక సుధాకర్, యెన్నం కోటేశ్వరరావు, బిక్కిప్రసాద్, కనుమూరి వెంకటేశ్వరరావు, దోకుపర్తి సత్యంబాబు, చావ వేణు, ఎర్రగుంట రమేష్,ఏన్నంశెట్టి అప్పారావు, ములకలపల్లి వినయ్ కుమార్, వేముల శ్రీను, నాగులవంచ రామారావు,కపిలవాయి జగన్మోహన్రావు, కుంచం శ్రీనివాసరావు, కొఠారి రాఘవరావు, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

ప్రేమ కోసం ప్రియుడి ఘాతుకం

ప్రియురాలిని చంపి ఆత్మహత్య

లక్నో,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): ఓ యువకుడు తన లవర్‌ను చంపి అనంతరం పోలీస్ స్టేషన్ ముందు విషం సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం మోరినా జిల్లా ఖరేగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఓ యువకుడు, యువతి గాఢంగా ప్రేమించుకున్నారు. యువతిపై అనుమానం రావడంతో ప్రేమ కోసం ఇద్దరు కలిసి చనిపోదామని యువకుడు చెప్పడంతో ఆమె అభ్యంతరం తెలిపింది. వెంటనే గొంతును కత్తితో కోసి ఆమెను హత్య చేశాడు. పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయే ముందు విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హిత్ సింగ్ తోమర్ (21) అనే యువకుడు చిచావాలీ గ్రామం దోమిని ప్రాంతంలో నివసిస్తున్నాడు. హిత్ సింగ్ అక్క పెళ్లి సందర్భంగా బావ తరుపున బంధువైన గౌరీ అనే అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. ఇద్దరి మధ్య కొన్ని రోజుల పాటు ప్రేమాయణం కొనసాగింది. కానీ ఈ మధ్యన మరో యువకుడితో చనువుగా ఉంటుందని హిత్ సింగ్‌కు తెలిసింది. తనని ఆమె మోసం చేసిందని గ్రహించిన హిత్‌సింగ్ నవంబర్ 30న గ్రామ శివారులోకి రమ్మన్నాడు. వెంటనే గౌరీని పట్టుకొని ప్రేమ కోసం ఇద్దరం కలిసి చనిపోదామని హిత్ తెలిపాడు. ప్రేమ కోసం తాను ఆత్మహత్య చేసుకోనని చెప్పడంతోనే ఆమె గొంతును అతడు కత్తితో కోశాడు. వెంటనే ఘటనా స్థలం నుంచి ఆగ్రాకు పారిపోయాడు. గౌరీ శనివారం రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. ఖకేగాడ్ గ్రామస్థులు ఆమె మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. గొంతు, మెడపై కత్తిపోట్లు ఉన్నాయని పోలీసులు గుర్తించి మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. డిసెంబర్ ఒకటిన నిందితుడు మథుర నుంచి ఖరేగఢ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. హిత్ సింగ్ విషం తాగి పోలీసు స్టేషన్‌కు వచ్చాడని, తన ప్రియురాలిని తానే చంపానని ఒప్పుకున్నాడని స్థానిక ఎస్‌పి రవి కుమార్ తెలిపాడు. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కానీ చికిత్స పొందుతూ హిత్ సింగ్ చనిపోయాడు.

సూర్యాపేటలో రోడ్డు ప్రమాదం

– ఇద్దరు మృతి, ముగ్గురికి గాయాలు

సూర్యాపేట, డిసెంబర్3(ఆర్ఎన్ఎ) : సూర్యాపేట జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, మరో ముగ్గురు గాయపడ్డారు. చివ్వెంల మండలం గుంపుల దగ్గర కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో కారులోని నలుగురు గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వైద్యం కోసం సమీపంలోని హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అతివేగమే ప్రమాదానికి కారణమని నిర్ధరించారు. ప్రమాదంతో సూర్యాపేట – ఖమ్మం జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. గత నెలలో దీనికి సమీపంలోనే ఓ ప్రమాదం చోటుచేసుకుంది. పాఠశాల విద్యార్థులు విహారయాత్రకు వెళ్లి తిరిగొస్తుండగా ప్రమాదం సంభవించింది. నల్లగొండ జిల్లా పుల్లెల జడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు వంబరు 10న విహారయాత్రలో భాగంగా ద్వారక తిరుమల, అన్నవరం, సింహచలం, వైజాగ్, అరకు తదితర ప్రాంతాల అనంతరం భద్రాచలం వెళ్లారు. అక్కడ నుంచి నవంబరు 11న రాత్రి గంటలకు పుల్లెలకు తిరుగు ప్రయాణమయ్యారు. మంగళవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో చివ్వెంల సమీపంలోకి రాగాను ఎదురుగా వస్తున్న లారీ అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విద్యార్థులతో పాటు పలువురు సిబ్బందికి గాయాలయ్యాయి.

పట్టాలు తప్పిన షిర్డీ ఎక్స్‌ప్రెస్

– తప్పిన పెను ప్రమాదం

కడప, డిసెంబర్3(ఆర్ఎన్ఎ) : తిరుపతి – షిర్డీ ఎక్స్‌ప్రెస్‌కు పెను ప్రమాదం తప్పింది. కడప జిల్లా రైల్వేకోడూరు సమీపంలో రైలు పట్టాలు తప్పింది.. వెంటనే గమనించిన లోకో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ముప్పు తప్పింది. ఇంజిన్ వెనక ఉన్న జనరల్ బోగీ పక్కకు ఒరిగిపోవడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.. దీంతో రైల్వేశాఖ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. రైలు తిరుపతి నుంచి షిర్డీ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. షిర్డీ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంతో.. ఆ మార్గంలో నడిచే రైళ్ల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది సంఘటన స్థలంలో మరమ్మతులు చేస్తున్నారు. అలాగే రైలు పట్టాలు తప్పడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం విరగడంతో ప్రమాదం జరిగింది. రైలు లోకో పైలట్ వెంటనే అప్రమత్తం కావడంతో

కూడా తిరుపతిలో కేరళ ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం తప్పింది. ఏర్పేడు రైల్వే స్టేషన్ సమీపంలో ప్యాంట్రీ కార్ చక్రం ప్రమాదం తప్పింది. మళ్లీ ఇప్పుడు షిర్డీ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడం కలకలంరేపింది.

చంద్రబాబుపై కావాలనే దాడిచేయించారు

– బాబు వెళ్తున్న బస్సుపై పడ్డ లాఠీ ఎవరిది..?
– ప్రభుత్వం వేసిన సిట్ వల్ల ఎలాంటి ఉపయోగం లేదు
– ఘటనపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు
– గవర్నర్ స్పందన మాకు సంతృప్తినిచ్చింది
– మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు

అమరావతి, డిసెంబర్3(ఆర్ఎన్ఎ) : టీడీపీ అధినేత చంద్రబాబుపై అమరావతిలో కావాలనే ప్రభుత్వం దాడిచేయించిందని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు అన్నారు. ఈ ఘటనపై మంగళవారం టీడీపీ నేతలు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను కలిశారు. చంద్రబాబు రాజధాని పర్యటనలో ఘర్షణ, పోలీసుల తీరుపై ఫిర్యాదు చేశారు. బాబు పర్యటన సమయంలో జరిగిన దాడి అంశాన్ని ప్రస్తావించారు. చంద్రబాబు అమరావతిలో పర్యటిస్తే చెప్పులతో దాడి చేయించారని.. రక్షణ కల్పించామన్న పోలీసు వ్యాఖ్యలు అసత్యమని మాజీ మంత్రి అచ్చెన్నాయుడు గవర్నర్‌కు వివరించారు.అనంతరం అచ్చెన్నాయుడు విలేకరులతో మాట్లాడారు.. తాము చేసిన ఫిర్యాదుపై గవర్నర్ తీవ్రంగా స్పందించారని, ఆయన స్పందన మాకు సంతృప్తిని ఇచ్చింది అన్నారు. పోలీసులకు ఆదేశాలు ఇస్తానని హరిచందన్ తమతో చెప్పారన్నారు.

చంద్రబాబు వెళుతున్న బస్సుపై పడ్డ లాఠీ ఎవరిది.. డీజీపీ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఘటనపై డీజీపీ చేసిన వ్యాఖ్యలు అందర్నీ ఆశ్చర్యపరిచాయని, పర్యటన కోసం తీసుకున్న అద్దె బస్సును సీజ్ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రభుత్వం వేసిన సిట్ వల్ల ఎలాంటి ఉపయోగం లేదని, 30మందిని 2వేలమంది పోలీసులు అదుపు చేయలేకపోయారా అంటూ ప్రశ్నించారు.

మంత్రి కొడాలి నాని తీరును తప్పుబట్టిన మహిళను పోలీసులు అరెస్ట్ చేయడం దారుణమని అచ్చెన్నాయుడు అన్నారు. కొడాలి నాని బూతులు పోలీసులకు కనిపించలేదా, మంత్రి వ్యాఖ్యలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. నాని చంద్రబాబుపై ఇష్టానుసారంగా మాట్లాడారని.. దీన్ని తట్టుకోలేక ఓ మహిళ బాధపడి మంత్రి తీరును తప్పుబట్టిందన్నారు. ఆమెపై చర్యలు తీసుకున్న పోలీసులు.. మంత్రి నానిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గవర్నర్‌ను కలిసిన వారిలో టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు.

దేశంలోనే అత్యున్నతమైన పౌల్ట్రీ పాలసీ

పేద రైతులకు సబ్సిడీపై కోళ్ల పంపిణీ
పెరటి కోళ్ళ పెంపకాన్ని ప్రోత్సహిస్తాం
సబ్సిడీపై పెరటి కోళ్ళ యూనిట్లను సరఫరా
ఇతర ప్రాంతాలకు కోడి మాంసం ఎగుమతి చేసేలా చర్యలు
మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): దేశంలోనే అత్యున్నతమైన పౌల్ట్రీ పాలసీని త్వరలోనే రూపొందిస్తామని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం మాసాబ్ ట్యాంక్‌లోని పశుసంవర్ధక శాఖ డైరెక్టరేట్ కార్యాలయంలో పౌల్ట్రీ రంగం అభివృద్ధి పై మంత్రి శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం మొదటి సమావేశం నిర్వహించారు. ఈ మంత్రివర్గ ఉపసంఘంలో సభ్యులుగా ఉన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటెల రాజేందర్, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొన్నారు. పౌల్ట్రీరంగ అభివృద్ధికి రాష్ట్రంలో తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులు చర్చించారు. కమిటీ చైర్మన్ తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పౌల్ట్రీరంగాన్ని మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశుసంవర్ధక శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పెరటి కోళ్ళ పెంపకాన్ని ప్రోత్సహిస్తుందని, పేద రైతులకు సబ్సిడీపై పెరటి కోళ్ళ యూనిట్లను సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. దీనివలన పేద రైతులకు గ్రుడ్లు, కోడి మాంసం అమ్మకం వలన అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. ప్రస్తుతం మన రాష్ట్రం ప్రతిరోజు 3.2 కోట్ల గ్రుడ్ల ఉత్పత్తి తో దేశంలో 3 వ స్థానంలో ఉందని, బ్రాయిలర్ కోళ్ళ ఉత్పత్తిలో 5 వ స్థానంలో ఉందని తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 6 లక్షల మందికి ఉపాది లభిస్తుందని వివరించారు. నూతనంగా రాష్ట్రం లో పౌల్ట్రీ రంగాన్ని మరింతగా అభివృద్ధి పరచుటకు అన్ని పౌల్ట్రీ ఫాం లను రిజిస్ట్రేషన్ చేసే విధానాన్ని ప్రవేశపెట్ట నున్నట్లు తెలిపారు. ఈ రంగాన్ని భారీ ఎత్తున ప్రోత్సహించడానికి అవసరమైన అంశాలను అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. ఉత్తమమైన పాలసీని రూపొందించటానికి కమిటీ ఇతర రాష్ట్రాలలో పర్యటించి అక్కడ అమలు అవుతున్న విధానాలను అధ్యయనం చేస్తుందని అయన తెలిపారు. మన రాష్ట్రంలో కోళ్ళ రంగం గణనీయమైన వృద్ధిని సాదించినప్పటికీ గ్రుడ్లు, మాంసం వినియోగాన్ని పెంచి ఇతర రాష్ట్రాలకు దేశాలకు ఎగుమతి చేయడం ద్వారా ఈ రంగాన్ని అభివృద్ధి పర్చుటానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రత్యేక చొరవతో సబ్సిడీపై కోళ్ళ దాణా, ఇతర సదుపాయాలు కల్పించడం ద్వారా అవసాన దశలో ఉన్న పౌల్ట్రీ రంగానికి కొత్త జీవితాన్ని ఇచ్చారని సమావేశంలో పాల్గొన్న పౌల్ట్రీ రంగ ప్రతినిధులు ప్రశంసించారు. రాష్ట్రంలో ఉన్న చిన్న, పెద్ద పౌల్ట్రీ ఫారం ల జాబితాను వెంటనే జిల్లాల వారిగా సేకరించాలని డైరెక్టర్ లక్ష్మారెడ్డి రెడ్డిని కమిటీ ఆదేశించింది. ఈ రంగంలో అంతర్జాతీయ అవసరాలకు దీటుగా ఉత్పత్తులను సాధించుటకు అనువైన మార్కెట్ లను సమకూర్చుకోవడం ద్వారా ప్రస్తుతం ఉన్న మాంసం ఉత్పత్తులను అభివృద్ధి పరచుకోవడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ పాలసీల ద్వారా రంగంలో సాధించే ఉత్పత్తి వృద్ధి రేటుకు అనుగుణంగా మార్కెట్ లో ఉండే అవకాశం ఉంటుంది. పౌల్ట్రీ రంగంలో మానవ వనరుల అభివృద్ధి ఎంతో అవసరం. ఇందుకు గాను పౌల్ట్రీ విద్యను ఎ÷ఎ, పాలిటెక్నిక్, డిగ్రీ స్థాయిలలో అందజేయడానికి కావాల్సిన సదుపాయాలను కూడా అన్వేషించాల్సి ఉందన్నారు. బ్రాయిలర్ కోళ్ళ పెంపకం హైదరాబాద్ చుట్టుప్రక్కల ఎక్కువ కేంద్రీకృతమై ఉన్నదని చెప్పారు. రాష్ట్రంలో కోళ్ళ వ్యాధుల నిర్ధారణకు, వ్యాధులను అరికట్టగల సమర్థవంతమైన యంత్రాంగం కలిగి ఉందన్నారు. పౌల్ట్రీ రంగానికి గోదాముల ఏర్పాటుకు అవసరమైన అంశాలపైన కమిటీలో చర్చిస్తామని తెలిపారు. పౌల్ట్రీ రంగ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను రూపొందించి ముఖ్యమంత్రికి అందజేయడం జరుగుతుందని అన్నారు. తిరిగి ఈ నెల 13 వ తేదీన కమిటీ సమావేశం అవుతుందని అన్నారు. మన రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాలయాలు, అంగన్ వాడి లలో 28 లక్షల మంది విద్యార్థులకు వారానికి 3 గ్రుడ్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇది విద్యార్థులకు ఆరోగ్యంతో పాటు ఈ రంగం అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న పౌల్ట్రీ రంగ ప్రతినిధులు ముఖ్యంగా ప్రస్తుతం గ్రుడ్డు ఉత్పత్తి వ్యయం, మార్కెట్ ధరల మధ్యలో వ్యత్యాసం అధికంగా ఉండి రైతులు నష్టపోతున్నారని తెలిపారు. దీనికై ప్రభుత్వం పౌల్ట్రీ రంగానికి ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు. ఇందులో భాగంగా కోడి గ్రుడ్డుకు మద్దతు ధర, కోళ్ళ దాణా లో ముఖ్యమైన మక్కజొన్నల లభ్యత,వాటి ధరపై నియంత్రణ ఉండాలని, రాష్ట్రంలో అధునాతన కోళ్ళ వ్యాధి నిర్ధారణ ల్యాబరేటరీ, కోల్డ్ చైన్ వసతులు కల్పించాలని విన్నవించారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, డైరెక్టర్ లక్ష్మారెడ్డి, రాజేంద్ర నగర్ లోని కోళ్ళ పరిశోధన డైరెక్టర్ డాక్టర్ చటర్జీ, వెటర్నరి యూనివర్సిటీ డీన్ బ.బి. వీరోజీరావు, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బ.రాంచందర్, పుడ్ ప్రాసెసింగ్ డైరెక్టర్ అఖిల్ కుమార్ జి, తదితరులు పాల్గొన్నారు.

ఒడిషాలో దారుణ ఘటన

కానిస్టేబుల్‌నని చెప్పి బాలికపై గ్యాంగ్ రేప్

భువనేశ్వర్,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): మాజీ కానిస్టేబుల్ మరో ముగ్గురుతో కలిసి తనపై సామూహిక అత్యాచారం చేశారని కుంభరపాదా పోలీస్ స్టేషన్‌లో బాలిక (16) ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఓ బాలిక తన గ్రామానికి వెళ్లడానికి నిమపారా బస్టాండ్‌లో బస్సు కోసం ఎదురు చూస్తుంది. జితేందర్ సేథీ అనే వ్యక్తి తన ముగ్గురు స్నేహితులతో కలిసి బాలిక దగ్గరికి వచ్చి సహాయం చేస్తామని, తాను మాజీ కానిస్టేబుల్‌నని బాలికతో పరిచయం చేసుకున్నాడు. తాను భువనేశ్వర్‌లో ఉంటున్నాని, మా గ్రామానికి వెళ్తుండగా బస్సు వెళ్లిపోయిందని బాలిక వాళ్లకు తెలిపింది. వాళ్లు వెంటనే బాలికను బలవంతంగా కారులో ఎక్కించుకొని పూరీ ప్రాంతం ఝుడేశ్వరీ పోలీస్ క్వార్టర్స్‌కు బాలికను తీసుకెళ్లారు. గదిలో బంధించి బాలికపై ఇద్దరు అత్యాచారం చేశారు. వాళు మద్యం సేవించి పడుకోవడం గమనించిన బాలిక కిటికీలో నుంచి ఓ వ్యక్తిని పిలిచి కానిస్టేబుల్ ఐడి కార్డుతో పాటు వాలెట్ తీసుకొని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉల్లి కోసం క్యూ కట్టిన ప్రజలు

ఖమ్మం,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): బహిరంగ మార్కెట్‌లో కూడా ఉల్లి ధరలు ఆకాశాన్నంటడంతో రైతుబజార్‌ల వైపు ప్రజలు పరుగులు పెడుతున్నారు. గూడూరు రైతు బజార్‌లో ఉల్లిపాయలు కిలో రూ.25లకు సరఫరా చేయడంతో జనాలు పోటేత్తారు. మంగళవారం ఉదయం 8 నుంచి క్యూ కౌంటర్లలో ప్రజలు బారులు తీరారు .రద్దీ ఎక్కువగా ఉండటంతో కిలో ఉల్లిపాయలు కొనేందుకు మహిళల బాధలు వర్ణాతీతంగా మారాయి. రైతు బజార్లో కౌంటర్లను మరింత పెంచాలని ప్రజలు కోరుతున్నారు. బహిరంగ మార్కెట్లో వందకు పైగానే ఉల్లి అమ్ముతున్నారు. దీంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

జార్ఖండ్‌లో ఎన్నికల వేడి

ఎన్ఆర్సీని రాహుల్ ఎందుకు వ్యతిరేకిస్తున్నారన్న షా
రైతుల రుణమాఫీ అంటూ రాహుల్ ప్రచారం

న్యూఢిల్లీ,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): జార్ఖండ్‌లో ఎన్ఇనకల ప్రచారం మ్ముమరం చేశారు. అటు బిజెఇప, ఇటు కాంగ్రెస్ ప్రచారంలో వేడి పుటటిస్తున్నారు. బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి సూటి ప్రశ్న సంధించారు. దేశ వ్యాప్తంగా జాతీయ పౌరుల జాబితా (ఎన్ఆర్సీ)ని అమలు చేయాలనే ప్రతిపాదనను రాహుల్ గాంధీ ఎందుకు ప్రశ్నిస్తున్నారని అడిగారు. జార్ఖండ్‌లోని చక్రధర్‌పూర్‌లో శాసన సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, ఎన్ఆర్సీని ఎందుకు తీసుకొస్తున్నారని రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారు. అక్రమ వలసదారులను ఎందుకు పంపించేస్తారని ప్రశ్నిస్తున్నారు. వాళ్ళు ఎక్కడికి వెళ్ళిఎోతారు? ఏం తింటారు? అని అడుగుతున్నారు. ఎందుకు సోదరా! మీ తోడబుట్టినవాళ్లలా కనిపిస్తున్నారా ఏమిటి? ఒక్కొక్క అక్రమ వలసదారుని గుర్తించి, పంపించేసే పనిని బీజేపీ ప్రభుత్వం చేయబోతోందని అన్నారు. జార్ఖండ్ ముఖ్యమంత్రి రఘుబర్ దాస్ నక్సలిజం నిర్మూలనకు గట్టిగా కృషి చేస్తున్నారని అమిత్ షా చెప్పారు. 2024 నాటికి దేశంలోని అక్రమ చొరబాటు దారులందరినీ దేశం నుంచి పంపించే స్తామన్నారు. అక్రమ చొరబాటుదారులను పంపించేయాలని జార్ఖండ్ ప్రజలు కోరుకుంటూ ప్రతి ఒక్క చొరబాటుదారును పంపించేస్తామన్నారు. ఇది నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వమని, తాము ఎన్ఆర్సీని అమలు చేస్తామని చెప్పారు. ఇదిలావుంటే తమ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ నేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. బీజేపీ ఎక్కడ అధికారంలోకి వచ్చినా అక్కడ బడా వ్యాపారవేత్తలకు భూములు కేటాయించి, రైతులను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శి ంచారు. జార్ఖాండ్‌లోని సిమ్‌డెగ ఎన్నికల ర్యాలీలో రాహుల్ సోమవారంనాడు ప్రసంగిస్తూ, కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా రైతు రుణాల మాఫీకి ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని చెప్పారు. జార్ఖాండ్ ప్రజలకు సైతం తాను రైతు రుణాల మాఫీకి హామీ ఇస్తున్నానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ గత నెలలో విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలోనూ, తమ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2,0 0,00 వరకూ అన్ని పంట రుణాలను మాఫీ చేస్తామని వాగ్దానం చేసింది. ఇందుకోసం సమగ్ర రుణమాఫీ పథకం అమలు చేస్తామని, 2 లక్షల వరకూ రుణాలు తక్షణం మాఫీ చేస్తామని పేర్కొంది. రైతు రుణాలు మాఫీ చేస్తామంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో రాహుల్ రుణ మాఫీ హామీ మరోసారి ప్రాధాన్యం సంతరించుకుంది.

పిఎంసి బ్యాంక్ డిపాజిటర్లకు ఊరట

బ్యాలెన్స్ ఉపసంహరించుకోవచ్చన్న నిర్మల
ఆమె నిర్బల సీతారామన్ అన్న అధీర్ రంజన్

న్యూఢిల్లీ,డిసెంబర్3(ఆర్ఎన్ఎ): పంజాబ్ అండ్ మహారాష్ట్ర కోఆపరేటివ్ (పీఎంసీ) బ్యాంకు స్కామ్ బాధితులైన డిపాజిటర్లకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భారీ ఊరట కలిగించారు. 78 శాతం ఖాతాదారులు తమ మొత్తం బ్యాలెన్స్‌ను ఉపసంహరించుకోవచ్చని తెలిపారు. లోక్‌సభలో సోమవారంనాడు నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, మెడికల్ ఎమర్జె÷న్సీ, వివాహాలు, ఇతర క్లిష్ట పరిస్థితుల్లో పీఎంసీ డిపాజిటర్ రూ.1 లక్ష వరకూ విత్‌డ్రా చేసుకోవచ్చున్నారు. సుమారు 78 శాతం బ్యాంకు డిపాజిటర్లు మొత్తం బ్యాలెన్స్ ఉపసంహరించుకునేందుకు అనుమతిస్తున్నాం. వీరంతా చిన్న డిపాజిటర్లు. వీరి ఆందోళనను, ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నాం' అని నిర్మలా సీతారామన్ ప్రశ్నోత్తరాల సమయంలో లోక్‌సభకు తెలిపారు. పీఎంసీ బ్యాంకు ప్రమోటర్ల ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. జప్తు చేసిన ప్రమోటర్ల ఆస్తులను నిర్దిష్ట షరతులతో ఆర్బీఐకి అప్పగిస్తామని, తద్వారా ఆస్తులను వేలం వేసి, ఆ సొమ్ముని డిపాజిటర్లకు చెల్లిస్తామని తెలిపారు.

÷ూగా, పీఎంసీ ఖాతాదారులకు ఆర్బీఐ గత నెలలో ఊరట కలిగిస్తూ, విత్‌డ్రా పరిమితిని రూ.40,000 నుంచి 50,000కు పెంచింది. తొలుత రూ.10,000 మాత్రమే విత్‌డ్రాకు అనుమతించిన ఆర్బీఐ, ఆ తర్వాత ఆ పరిమితిని రూ.40,000కు పెంచింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పక్ష నేత అధీర్ రంజన్ చౌదరి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌ను ఏ విధంగా పిలవాలో తనకు అర్థం కావడం లేదని చెప్పారు. చౌదరి మాట్లాడుతూ నిర్మల సీతారామన్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తనకు ఆమె పట్ల గౌరవం ఉందని, అయితే కొన్నిసార్